

నగరానికి చెందిన శ్వేత ప్రసాద్ కర్నాటక సంగీతం విభాగంలో 2022-23 బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ కార్యదర్శి అరుణిష్ చావ్లా, సంయుక్త కార్యదర్శి ఉమ నందూరి, సంగీత నాటక అకాడమీ వైస్ చైర్మెన్ సంధ్య ఈ అవార్డు అందజేశారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

1

శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

బతుకమ్మకుంట స్థలంపై కోర్టు కంటెమ్ట్స్ ఆర్డర్

● రెండు వారాల గడువు ఇచ్చిన కోర్టు



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేట డివిజన్, బతుకమ్మకుంట సర్వే నెంబర్ 563/1 స్థలంలో ఇటీవల హైడ్రా అధికారులు పిచ్చిమొక్కలు, వ్యర్థాలను చదును చేయడానికి రావడాన్ని సవాల్ చేస్తూ అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి హైకోర్టులో కేసు వేయగా కోర్టు స్టేటస్ కో ఇచ్చింది. దాన్ని భేఖాతర్ చేస్తూ హైడ్రా సిబ్బంది పనులు చేయడాన్ని కూడా సవాల్ చేస్తూ ఎడ్ల సుధాకర్ రెడ్డి మళ్లీ కోర్టును ఆశ్రయించారు. శుక్రవారం కోర్టు కంటెమ్ట్స్ ఆర్డర్ జారీ చేసింది. ప్రతివాదులకు రెండు వారాల సమయం ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని చెప్పినట్టు సుధాకర్ రెడ్డి తెలిపారు.

'జనగణనలో బీసీ కులాలను లెక్కించాలి'



● 25న రవీంద్రభారతిలో బీసీల సమరభేరి మహాసభ

● మాజీ రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో బీసీ కులాలను లెక్కించాలని మాజీ రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రయివేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా దమాషా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. దేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంత వరకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచి పెట్టారని, ప్రపంచంలో అణచివేత, వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారని, కానీ దేశంలో పీడీత కులాలను అణచివేయడానికి చూస్తున్నారే తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. 76 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదని, బీసీలంటే ఉత్పత్తి కులాలని, దేశ సంపద సృష్టిస్తున్నారని, కానీ సంపద అనుభవించే హక్కు, వాటా లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాలకు, సామాజికవర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని, అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుందన్నారు. బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు, వాటా కల్పించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బీసీ పార్లమెంట్ సభ్యుడు లేదని, అలాగే ప్రస్తుత లోక్ సభలో 545 లోక్ సభ సభ్యులలో బీసీలు కేవలం 95 మంది మాత్రమే ఉన్నారన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో 119 ఎమ్మెల్యేలు ఉంటే బీసీలు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారని, రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా 18 జిల్లాల నుంచి ఒక్క బీసీ శాసన సభ్యుడు లేదని, ఆంధ్రప్రదేశ్‌లో 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా బీసీలు 40 మంది దాటడం లేదన్నారు. 50 శాతం జనాభాలో ఇంత తక్కువ ప్రాతినిధ్యమా ఇదేనా ప్రజాస్వామ్యమని, రాష్ట్రంలో 112 బీసీ కులాలు ఉండగా 104 కులాలు ఇంత వరకు అసెంబ్లీ గడప తొక్క లేదన్నారు. పై డిమాండ్ల సాధన కోసం 25న రవీంద్ర భారతిలో 'బీసీల సమరభేరి' మహాసభను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు నంద గోపాల్, లాల్ కృష్ణ, నిమ్మల వీరన్న, సుధాకర్, అనంతయ్య, బాలయ్య, ఉదయ్, నిఖిల్, హేమంత్, లక్ష్మీనారా యణ, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రతతో దుర్గంధం వెదజల్లుతున్న

చికెన్ మార్కెట్

● ఏపీసీ చికెన్ మార్కెట్ సీజ్‌కు ఆదేశించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

● చికెన్ సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం





నవతెలంగాణ-సిటీబ్యూరో

కలుషిత, అపరిశుభ్రమైన, నాణ్యతలేని నాన్ వెజ్ విక్రయాలు చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడితే ఉపేక్షించబోమని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం ఇసామియా బజార్, న్యూ మోతి నగర్‌లోని ఏపీసీ చికెన్ మార్కెట్‌ను ఆమె ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వెదజల్లుతున్న దుర్గంధం, అపరిశుభ్ర పరిసరాలను, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న చికెన్ మార్కెట్ నిర్వాహకులపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మెడికల్ ఆఫీసర్‌తో ఈ విధంగా ఉన్నా పట్టించుకోకుండా ఏం చేస్తున్నారు. తనిఖీలు చేస్తున్నారా? జరిమానా వేసారా అంటూ ప్రశ్నించారు. పెద్ద మొత్తంలో జరిమానా విధించకుండా, సరి అయిన చర్యలు చేపట్టకపోవడంపై ఆమె అసంతృప్తిని వ్యక్తం చేశారు. సంబంధిత చికెన్ మార్కెట్‌పై పరిసర, చుట్టు పక్కల ప్రజల నుండి పలు ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రత్యక్షం గా తనిఖీ చేసి తెలుసుకోవాలనే ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. పూర్తి అపరిశుభ్రంగా ఉందని, భరించలేని దుర్వాసనతో పూర్తి ఏరియాకు ఇబ్బందికరంగా వుందన్నారు. వెంటనే సంబంధిత చికెన్ మార్కెట్‌ను సీజ్ చేయాల్సిందిగా జోనల్ కమిషనర్‌కు మేయర్ ఆదేశించారు. ఎంటమాలజీ, శానిటేషన్ అధికారుల సమన్వయంతో ఆయా పరిసరాలన్నింటిని శుభ్రం చేయడం పాగింగ్ చేయించాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. ఈ తనిఖీలో మేయర్ వెంట జోనల్ కమి షనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

గుంటి కృష్ణ కుమార్‌కు ఓయూ డాక్టరేటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో 'పబ్లిక్ పెర్సెప్షన్స్ ఆన్ పోలీసింగ్ అండ్ లా అండ్ ఆర్డర్ యాన్ ఎక్స్‌ప్లొరేటరీ స్టడీ ఆన్ రోల్ ఆఫ్ మీడియా ఇన్ హైదరాబాద్' అనే అంశంపై ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో పరిశోధన చేసిన కృష్ణ కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన రాఘవయ్య సరోజనమ్మ దంపతులకు జన్మించిన కృష్ణ కుమార్ గత 15 ఏండ్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం విభాగానికి సేవలందించి ప్రస్తుతం డా. బీఆర్.అంబేద్కర్ కళాశాలలో జర్నలిజం విభాగంలో సీనియర్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, సస్టైనబుల్ డెవలప్మెంట్, మీడియా ఎఫెక్ట్స్ ఆన్ పబ్లిక్ పర్సెప్షన్స్ ఆఫ్ పోలీసింగ్ అండ్ లా అండ్ ఆర్డర్, అడ్వర్టైజింగ్ పాలసీస్ అనే అంశాలపై జాతీయ అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను సమర్పించారు. గుంటి కృష్ణ కుమార్‌కు ఓయూ డాక్టరేట్ డిగ్రీ లభించడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మిత్రులు, కళాశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

పేదల సంక్షేమానికి నిరంతరం కృషి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



నవతెలంగాణ-అంబర్‌పేట

పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 31 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, ఎమ్మార్వో డి.సంధ్యా రాణి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జే ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 600 నిరుపేద రోగుల సహాయకులకు మిత్రులు సయ్యద్ జమాల్ జాంగిర్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ మిత్రులు ముబారజుద్దీన్ ముజహిద్, సయ్యద్ అసదుద్దీన్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు వైదిక్ శస్త్ర, కేంద్ర సంఘం సభ్యులు బొల్లిగిద్ద శంకర్, ఆస్పత్రి యూనిట్ కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ఏపీఆర్వో మొహమ్మద్ వహీద్, మహమ్మద్ ముస్తఫా షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ జమాల్ జహంగీర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేదలకు అన్నదాన కార్యక్రమం చేయడం మరువలేని తీపి గుర్తు అని తెలిపారు. మెమోరియల్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ.. దేవుడు వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రోనున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ సయ్యద్ జమాల్ జాంగిర్ నిండు నూరేండ్లు ఆయుఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

'మూలాయం సింగ్ యాదవ్ చట్టపరమైన పాలనను బలోపేతం చేసిన గొప్ప జాతీయ సమాజ్‌వాది'



● సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మూలాయం సింగ్ యాదవ్ నిరంతరం చట్టపరమైన పాలనను బలోపేతం చేసే గొప్ప జాతీయ సమాజ్‌వాది అని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎస్. సింహాద్రి కొనియాడారు. సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మూలాయం సింగ్ యాదవ్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మూలాయం సింగ్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'భారత రాజ్యాంగం-పీడీఏ సాధికారత' అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.సింహాద్రి మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం మౌలికంగా తోడ్పడుతుందని, భారత జాతి నిర్మాణానికి రాజ్యాంగ పీఠిక దిశా నిర్దేశం చేస్తుందన్నారు.మౌలిక హక్కులు భారత ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్రాలను కాపాడుతుందని చెప్పారు. సమాజవాద లక్ష్యసాధనకై రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు తోడ్పడతాయన్నారు. మతసామరస్యం, సెక్యులర్ విలువల పునాదితో భారత నిర్మాణం చేయవచ్చునన్నారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం సమాజ్ వాది పార్టీ పీడీఏ వ్యూహాన్ని అనుసరిస్తుందని, 2024 జనరల్ ఎన్నికల్లో సమాజ్ వాది పార్టీ ఉత్తరప్రదేశ్ లో గెలుపునకు పీడీఏ విధానం తోడ్పడుతుందన్నారు. అందువల్లే ఇండియా బ్లాక్ పెద్ద ఎత్తున ఎంపీ సీట్లను గెలుచుకుందని, అందులో భాగంగా సమాజ్ వాది పార్టీ మూడవ అతిపెద్ద పార్టీగా పార్లమెంట్‌లో నిలిచిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు అక్కల బాబు గౌడ్, ప్రకాష్ యాదవ్, కొమురయ్య, శ్రీహరి, మేకల బాలు యాదవ్, బోనాల విజయ్, రాములు, రవికుమార్, ప్రభాకర్, దేవని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్‌కు

57 ఎస్సీ కులాల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు

● 57 ఎస్సీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

డీఎస్పీ ఉద్యోగాన్ని వదులుకుని నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మదనం గంగాధర్ కు తమ 57 ఎస్సీ కులాల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చింతల రాజలింగం మాట్లాడుతూ సంచార జాతులకు చెందిన మదనం గంగాధర్ ఈ పట్టభద్రుల ఎన్నికల్లో ఒక సామాన్యుడిగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆయనను గెలిపించుకోవడం కోసం తామంతా కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. ఆయనను గెలిపిస్తే రాజకీయాల్లో ఒక గొప్ప మార్పును సూచించిన వారమవుతామన్నారు. సంచార జాతులకు ఒకసారి కూడా ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదని, ఈసారైనా తమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు మదనం గంగాధర్ కు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతిచ్చి గెలిపించాలని ఆయన కోరారు. గంగాధర్ ఒక పేపర్ బాయ్ గా పలు రంగాల్లో కష్టపడి పైకెదిగిన ఆయన తన సంచార జాతులు వెనుకబడ్డాయని, తన కులాలను వెలుగులోకి తీసుకురావడానికి వ్యవస్థలో మార్పుకు రాజకీయ నిర్ణయాధికారమే సరైన మార్గమని నమ్మి డీఎస్పీ స్థాయి ఉద్యోగం వదిలి ఈ ఎన్నికల్లో పోటీకి దిగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయాలు యువత ప్రవేశానికి అనివార్యమైన సందర్భంగా ఆయనను చట్ట సభకు పంపుటకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మదనం గంగాధర్ ను గెలిపించుకోవడం కోసం తామందరం కలిసికట్టుగా ఈ ఎన్నికల్లో ఒక శక్తిగా మారి ఆయనను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాణాల మంగేష్, ఉపాధ్యక్షులు యాదయ్య, సంపత్, నేతకాని కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంజయ్, మోచీ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దశరథ్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది గణేష్, గోసంగి సంఘం శంకర్, బుడగ జంగాల రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయికి నాయకుల ప్రత్యేక పూజాలు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబర్‌పేటలో నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి (నాభిశిల)కు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోలుపునూరి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలకు తొలి దేవత బొడ్రాయి అని. అంబర్‌పేట బొడ్రాయి ప్రతిష్ఠను చూసే అవకాశం కలగడం ఎన్నో జన్మల పుణ్య ఫలితమని గ్రామం యొక్క ముఖ ద్వారంను తెలియ జేసేది బొడ్రాయి అనేది గ్రామానికి రక్షణగా ఉండేది కూడా బొడ్రాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కెంచె చంద్రశేఖర్, రంగంపల్లిరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెల్లి శ్రీమంతు గిరి, ఎడెల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోని పాఠశాలలో ఘనంగా ఎన్‌సీసీ డే



నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో ఎన్‌సీసీ డే ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎన్ సీసీ డే సందర్భంగా విద్యార్థులు పాఠశాల పరెడ్ లో పాల్గొని అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్మీ ట్రైనర్ విద్యార్థులకు అనేక సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోని డైరెక్టర్ ఎస్‌పి సుందర్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ముషీరాబాద్

కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గౌరీ శంకర దేవాలయం మాజీ చైర్మెన్ పులిగిల్ల శ్రీధర్ చారి, రేఖ దంపతుల ఆధ్వర్యంలో నాగమ్మ దేవాలయం వద్ద శుక్రవారం వన భోజనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గోపాల్ హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొండా శ్రీధర్‌రెడ్డి, నాయకులు బిక్షపతి యాదవ్, ప్రభాకర్, కరికె కిరణ్ కుమా ర్, కృపానంద్, శంకర్, బాషపాక శ్రీనివాస్, భాస్కర్ నేత, దీన్‌దయాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెన్ శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా నాయకులు రాంపాల్ దేవుడా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేత శ్రీను, సయ్యద్ అస్లాం, నందు, ఇసాక్, వెంకటరామిరెడ్డి, రఘు, సంఘీవర్ మాణిక్, ప్రభు, ప్రకాష్ దేవుడా, తదితరులు

సుందరయ్య పార్కులో ప్రత్యేక వసతులు కల్పిస్తాం

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం రామ్ నగర్ డివిజన్‌లోని సుందరయ్య పార్కులో వాకర్స్‌కు అణువుగా ప్రత్యేక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం సుందరయ్య పార్కులో హెల్త్ క్యాంప్, వాకర్ సౌకర్యాల నిమిత్తం మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గంలో పార్కులలో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నామన్నారు. అనునిత్యం వ్యాయామం చేయడానికి పెద్ద సంఖ్యలో వాకర్స్ వస్తుంటారని అదేవిధంగా ఆటవిడుపు కోసం చిన్నారులు పార్కులను సందర్శిస్తారన్నారు. వారికి అణువుగా పార్కులలో ప్రత్యేక వసతులు కల్పిస్తూ అణువుగా మరుగుదొడ్లను నిర్మించామన్నారు. ప్రతి పార్కులో సుగంధభరితమైన ఔషధ చెట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు బబ్లు, వివేక్, నాగభూషణం, రమేష్ రెడ్డి, శైలజ, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ అషఉర్‌ఖానా షాహికిలా వద్ద అక్రమ నిర్మాణాలు ఆపాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

చారిత్రక గోల్కొండ అషఉర్‌ఖానా, షాహికిలా, బాలాహిసార్‌ల వద్ద అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను వెంటనే ఆపాలని బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరసత్ అలీ బాక్రీ అన్నారు. ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ హెచ్‌ఆర్ దేశాయ్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ రోహిణి పాండే అంబేద్కర్‌లకు, నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్‌కు కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చారిత్రక ప్రాంతాలైన అషుర్ ఖానా వద్ద వాణిజ్య సంస్థలు అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధీనంలో చారిత్రక కట్టడాల సమీపంలో బహుళ అంతస్తుల వాణిజ్య భావనలు నిర్మించడం సరికాదన్నారు. వెంటనే అక్రమంగా నిర్మిస్తున్న వాణిజ్య సంస్థలు ఆక్రమణలను వెంటనే ఆపాలన్నారు. చారిత్రక ప్రాంతాల పరిరక్షించాలని కోరారు.

టీఎన్‌ఎఫ్ ఇండియా ఫౌండేషన్‌తో సిటీ కాలేజ్ ఒప్పందం



నవతెలంగాణ-ధూల్ పేట్

సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా బీకాం, బీబీఏ విద్యార్థులకు డిజిటల్ శిక్షణ అందించటానికి టీఎస్ఎఫ్ ఇండియా ఫౌండేషన్‌తో 200 గంటల డిజిటల్ శిక్షణ కోసం ఒప్పందం కుదుర్చుకున్నామని గవర్నమెంట్ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యా ప్రణాళికలు, పరిశ్రమ అవసరాల మధ్య గల అంతరాన్ని తగ్గించి విద్యార్థులను వారు ఎంచుకున్న భవిష్యత్ కెరీర్లకు సిద్దం చేయడానికి ఈ శిక్షణ రూపొందించబడిందన్నారు. శిక్షణ ప్రధానంగా తరగతి గదుల్లో నిర్వహించబడుతుందని, ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అవసరమైనప్పుడు విద్యార్థులకు అనుకూలంగా కొనసాగుతుందని తెలిపారు. బీకాం, బీబీఏ విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సాంకేతికత సహాయంతో ఉద్యోగ, ఉపాధి కేంద్రకంగా అవగాహన చేసుకోవటానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్.మల్లికార్జున రావు తెలిపారు. ఈ శిక్షణ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు, కెరీర్ అభివృద్ధి మెరుగుదలకు సహాయపడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించబడతాయని టీఎస్‌ఎఫ్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి రగని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.వి.శిరీష, ఇఫత్ ఉన్నీసా, డాక్టర్. రవీంద్రబాబు, లలిత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ యూనివర్సిటీల్లో సమస్యలను పరిష్కరించాలి

పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్శిటీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్ ఇటికాల పురుషోత్తంను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో చాలా కాలంగా మెస్ బిల్లులు బకాయిగా ఉన్నాయన్నారు. తక్షణమే ఈ మెస్ బాకాయిలను రద్దు చేసి, నూతనంగా పీజీ కోర్సులలో సీటు పొందిన ప్రతి విద్యార్థికి ఎటువంటి షరతులు లేకుండా హాస్టల్ సదుపాయాన్ని కల్పించాలని, అన్ని యూనివర్శిటీలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హస్టల్ భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో వున్న భవ నాలను కూల్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టే విధంగా తమరు ప్రత్యేక దృష్టి సారించి పై సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ సాకుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద నవీన్, రాష్ట్ర నాయకులు తీగల శ్యామ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీని అమలు చేయాలి

- డా.కొర్ర ఈశ్వర్ లాల్



నవతెలంగాణ-ఓయూ

సెక్రటేరియట్లో డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ వారు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు డా .కొర్ర ఈశ్వర్ లాల్ , ప్రధాన కార్యదర్శి డా. భగ్గులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ తో కలిసి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంని కలిశారు. డిగ్రీ గెస్ట్ లెక్చరర్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ కన్సాలిడేటెడ్ పే, ఉద్యోగ భద్రత నేటికీ నెరవేర్చలేదని తెలిపారు. డిగ్రీ గెస్ట్ లెక్చరర్లు సంవత్సరంలో 11 నెలలు పని చేసినా యూనివర్సిటీల ఆల్మనాక్‌ను కారణంగా చూపి ఏడు నెలలకే వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. దీనివల్ల గెస్ట్ లెక్చరర్లు వేరే పను లు చేసుకోలేక, మధ్యలో వదులుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. ఇది ప్రభుత్వ విధాన నిర్ణయం త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తానని బుర్ర వెంకటేశం తెలియజేశారు.

ముమ్మరంగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ అడ్మిషన్స్ కార్యాలయంలో గ్రూపు 4లో జూనియర్ అసిస్టెంట్‌కు ఎంపికైన జూనియర్ అసిస్టెంట్స్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ శుక్రవారం చేపట్టారు. మొత్తం 375 మందికి గాను శుక్రవారం 200 వెరిఫికేషన్ పూర్తి చేశారు. శనివారం మిగత వారి సర్టిఫికెట్స్ వేరిఫికేషన్స్ నిర్వహించనున్నారు. టీజీసీపీజీఈటీ కన్వీనర్ ప్రొ.ఐన వోలు పాండురంగ రెడ్డి పర్యవేక్షణలో వెరిఫికేషన్ నిర్వహించారు.

ప్రజావాణికి ఎలక్ట్రికల్ ఆటోలో లబ్దిదారుడు..

- ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను ఆటోలో ఎక్కించుకుని సవారి..



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌లో ఎర్రగడ్డకు చెందిన ఓ యువకుడికి స్వయం ఉపాధి కోసం ఎలక్ట్రికల్ ఆటో సకాలంలో అందించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్దిదారుడు ఆనందం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.వివరాల్లోకెళ్తే... హైదరాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధి కోసం మేథరి అశోక్‌కు ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసేందుకు రుణం మంజూరైంది. అయితే వాహనాల డీలర్ వద్ద ఎలక్ట్రికల్ ఆటో రిలీజ్ కోటా మించిపోవడం వల్ల ఆటో ఇవ్వడం కుదరదని డీలర్ చెప్పారు. దీంతో అశోక్ ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో తన పరిస్థితిని వివరిస్తూ మూడు వారాల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలక్ట్రికల్ ఆటోను రిలీజ్ చేయించారు. దాంతో శుక్రవారం ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఆటోను అశోక్ తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ఐఏఎస్ లను ఎలక్ట్రికల్ ఆటోలో ఎక్కించుకొని అశోక్ సవారి చేశారు.ఎలక్ట్రికల్ ఆటో పొందిన మేథరి అశోక్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎలక్ట్రికల్ ఆటో ద్వారా రోజుకు కనీసం ఒక వేయి రూపాయలు సంపాదించుకుంటున్నట్టు అతని తెలిపాడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ చిన్నారెడ్డికి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లకు అశోక్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రీ లాంచింగ్ పేరిట భారీ మోసం



- 600 మంది నుంచి సుమారు రూ. 150 కోట్లు వసూలు
- బషీర్ బగ్ సీసీఎస్ ముందు ఆర్జే వెంచర్స్ బాధితుల ఆందోళన

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రీ లాంచింగ్ పేరుతో మరో స్థిరాస్తి సంస్థ భారీ మోసానికి పాల్పడిన ఘటన హైదరాబాద్ వెలుగు చూసింది. సుమారు 600 మంది నుంచి దాదాపు రూ. 150 కోట్లు వసూలు చేసి మోసం చేశారని, తమకు న్యాయం చేయాలని బాధితులు నగరంలోని బషీర్‌బాగ్ సీసీఎస్ ముందు శుక్రవారం ఆందోళనకు దిగారు. నారాయణ్ ఖేడ్, ఘట్‌కేసర్, పటాన్ చెరు, కర్తనూర్ ప్రాంతాలలో అపార్ట్మెంట్ , ఫార్మ్ ల్యాండ్ పేరిట ఆర్జే వెంచర్స్ ప్రముఖులతో ప్రకటనలు చేశారని బాధితులు వాపోయారు. 2020లో ఒక్కొక్కరి నుంచి రూ. 20 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు వసూలు చేశారని తెలిపారు. నాలుగేండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జే వెంచర్స్ ఎండీ భాస్కర్ గుప్తాతో పాటు, డైరెక్టర్ సుధారాణి ల మాటలు నమ్మి సుమారు 600 మంది సుమారు 150 కోట్లు కట్టామన్నారు. తాము ఎన్నిసార్లు అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని.. గట్టిగా అడిగితే చెక్కులు ఇచ్చారు... కానీ అవి కూడా బౌన్స్ అయ్యాయని తెలిపారు. వారిని అరెస్ట్ చేసి తాము ఇచ్చిన నగదును ఇప్పించాలని కోరారు. సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశామని... వెంచర్ కార్యాలయం సైబరాబాద్ పరిధిలో ఉందని అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

చార్మినార్ మండల విద్యాధికారిపై వేటు..!

- విధుల నుంచి తొలగిస్తూ ఆర్జేడీ ఆదేశాలు జారీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

చార్మినార్ మండల పరిధిలోని పాఠశాలలపై పర్యవేక్షణ లేకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన కారణంగా మండల డిప్యూటీ ఈవో(ఎఫ్ఏసీ), డిప్యూటీ ఐవోఎస్(రెగ్యులర్) నెహ్రూబాబుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు హైదరాబాద్ పాఠశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఈ. విజయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని పాఠశాలలను తనిఖీలు చేయకపోవడం, ప్రత్యేకంగా మండలంలోని ఓ పాఠశాలలో 793 మంది విద్యార్థులు ఉన్నారో లేరో.. అసలు ఫిజికల్ వెరిఫికేషన్ చేయకుండానే కొన్నేండ్లుగా డీసీఈబీకి ఆ విద్యార్థుల రికార్డులు సమర్పిస్తూ.. క్వశ్చన్ పేపర్లు తీసుకున్నారని ఆరోపణలే ఈ సస్పెన్షన్‌కు కారణమైందని తెలిసింది. ఇదిలావుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు గడిచిన రెండేండ్లుగా జిల్లా విద్యాశాఖ మండల విద్యాధికారులను క్షేత్రస్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిం చాలనీ, స్కూళ్ల వారిగా విద్యార్థుల సంఖ్యతో పాటు రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూడాలని పదేపదే చెబుతున్నా. కొంతమంది అధికారులు సీరియస్‌గా తీసుకోకపోవడమే ఇందుకు కారణమని తెలిసింది.

మిర్యాన్ కుంటను పరిశీలించిన హైడ్రా అధికారులు



నవ తెలంగాణ - పోచారం

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం పోచారం మున్సిపాలిటీ అన్నోజీగూడెంలోని మిర్యాన్ కుంటను పరిశీలించారు. పదవ వార్డ్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఈ సంవత్సరం ఆగస్టు నెలలో హైడ్రాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైడ్రా అధికారులు బృందం మీర్యాన్ కుంటను పరిశీలించారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



- దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం బ్రిగేడియర్‌తో సమావేశం
- లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- ఆశ వర్కర్లతో సమావేశం

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి పలు కార్యక్రమాలను నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డ్ ఏడో వార్డు పరిధిలోని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ ప్రెసిడెంట్, బ్రిగేడియర్ నంజుదేశ్వరను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా. లాల్ బజార్ లోని హనుమాన్ దేవాలయం గేట్, బోయిన్‌పల్లి పెన్షన్ లైన్‌లోని పైజాన్ స్కూల్ గేట్, 108 బజార్ లోని గేట్‌లను తెరిచి తెరిపించాలని కోరారు, గేటు మూసేయటం వల్ల దీర్ఘకాలికంగా స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. గేట్లు తెరవాలని కోరారు. ఇందుకు బ్రిగేడియర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కంటెన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, సీనియర్ నాయకులు మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

అనంతరం నియోజకవర్గంలోని 30 మంది లబ్దిదారులకు పికెట్ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యానికి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని తెలిపారు.

బాధితులకు హామీ...

అలాగే కంటోన్మెంట్‌లో ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల స్థలాన్ని కోల్పోతున్న బాధితులు అమరావతి క్లబ్‌లో సంఘ సేవకుడు తేలుకుంట సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కూడా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. బాధితులకు నష్టం కలగకుండా చూస్తామని సమస్యను ముఖ్యమంత్రి దష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు

ఆశ వర్కర్లతో సమావేశం

మధ్యాహ్నం పికెట్ గ్రౌండ్‌లో రిసోర్స్ పర్సన్స్ ఆశావర్కర్స్‌తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన సర్వే విధానం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ వారి అభిప్రాయాలను ఎమ్మెల్యేకు చెప్పారు. అలాగే వారు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను కూడా ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తమ కష్టానికి తగిన గుర్తింపు రావడం లేదని వారు వాపోయారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీనిచ్చారు. అలాగే సమాజంలో ఆశావర్కర్లకు, రిసోర్స్ పర్సన్స్ కు తగిన గౌరవం దక్కేలా చూస్తానని చెప్పారు.

కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలి

- రక్షణ శాఖ మంత్రికి కంటోన్మెంట్ మంచ్ వికాస్ ఈమెయిల్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కంటోన్మెంట్ మంచ్ వికాస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్టాండింగ్ కౌన్సిల్ చైర్మెన్ రాధా మోహన్ సింగ్ ద్వారా లేఖను పంపించారు. విలీనం సమస్య దీర్ఘకాలికంగా నలుగుతున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని లేఖలో వారి పేర్కొన్నారు. సరైన బడ్జెట్, సిబ్బంది, మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాల కొరత కారణంగా కంటోన్మెంట్ వాసులు దీర్ఘకాలికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. 4.5 లక్షల మంది నివాసితులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు . రక్షణ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పురోగతి సాధించినప్పటికీ, విలీన ప్రక్రియ ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోందన్నారు. కంటోన్మెంట్ విలీనం వల్ల నివాసి తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సేవలు లభిస్తాయని మంచ్ వికాస్ అభిప్రాయపడింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నివాసితులకు సజావుగా భవిష్యత్తు ఉండేలా చూడాలని మంచి వికాస్ చైర్మెన్ రాధా మోహన్ సింగ్‌ను అభ్యర్థించింది కంటోన్మెంట్ వికాస్ మంచ్ పార్లమెంటరీ డిఫెన్స్ స్టాం డింగ్ కమిటీలోని మొత్తం 31 మంది సభ్యులకు లేఖలు పంపింది. అత్యవసర ప్రాతిపదికన విలీన ప్రక్రియను వేగవంతం చేయాలని లేఖ ద్వారా అభ్యర్థిం చినట్టు మంచ్ వికాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ రవీందర్ విలేకరులకు తెలిపారు.

ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో బేగంపేట, రాంగోపాల్ పేట డివిజన్ లకు చెందిన ఏడుగురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2.75 లక్షల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తితే అశ్రద్ధ చేయకుండా ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన మెరుగైన చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, కిషోర్, ఆంజనేయులు, ఆరీఫ్, శేఖర్, కిరణ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో బీసీ కులగణనకు 5న మహాధర్నా



- 6న కాన్సిట్యూషనల్ క్లబ్‌లో బీసీ మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

జాతీయస్థాయిలో బీసీ కుల గణన నిర్వహించడం తోపాటు బీసీల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 5న దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బాలగోని బాలరాజు గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తాటి కొండ విక్రమ్ గౌడ్,కన్వీనర్ బీసీ కుల సంఘాల జేఏసీ, కేంద్ర కమిటీ అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘం, లింగం గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, గొడుగు మహేష్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘం, అయిలీ వెంకన్న గౌడ్ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్, రావులకోల్ నరేష్ ప్రజాపతి బీసీ యువ జన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,తారకేశ్వరి బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సమత యాదవ్‌లు కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ...శీతాకాల పార్లమెంటు సమావేశాలను దష్టిలో ఉంచుకొని మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాతో పాటు 6వ తేదీన అక్కడి కాన్సిట్యూషనల్ క్లబ్‌లో బీసీ సంఘాల నాయకులు మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రధానంగా చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు జాతీయ జన గణంలోనే బిసి కులగణన చేయాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలు, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక కోట కల్పించాలి అనే ప్రధాన డిమాండ్లను పార్లమెంటు ముందు ఉంచినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఎలికట్టి విజయకుమార్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట కమిటీ అధ్యక్షుడు, నరసింహ నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శ్యామల, దేవిక, గౌతమి, సందీప్, సాయి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

సీతాఫల్‌మండిలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద స్ట్రామ్ వాటర్ లైన్ ధ్వంసం కావడంతో కార్పొరేటర్ సామల హేమ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని సూచించారు.అనంతరం శ్రీనివాస్ నగర్‌లోని శ్రీ హర్ష హైస్కూల్ వద్ద సీసీ రోడ్డు మంజూరు అయ్యింది. కానీ స్థానికులు తమకు సీసీ రోడ్డు వద్దు అని కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఆమె కాలనివాసుల నుంచి నో అబ్జెక్షన్ లెటర్ ఇవ్వాలని కోరారు. ప్రస్తుతానికి ప్యాచ్ వర్క్ చేస్తామని తెలిపారు. శ్రీనివాస్ నగర్, మోహన్ రెడ్డి నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 19 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్టు తెలిపారు అలాగే రోడ్డు తవ్వే క్రమంలో సివరేజి లైన్, వాటర్ లైన్ డ్యామేజ్ జరిగిందని వాటిని సరి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెడ్ క్రాస్ హాస్పిటల్ పక్కన ఉన్న పార్క్‌ను పరిశీలించి పార్క్ పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు మొదలవుతాయన్నారు. వాకర్స్, పిల్లలు సేద తీరేలా పార్కును తీర్చిదిద్దుతామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్,వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, కుషాల్, హార్టికల్చల్ సుపర్వైజర్ సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా వైద్య విద్యార్థుల 'వైట్ కోట్ వేడుక'

- అపోలో డాక్టర్ రూమా సిన్హా చేతుల మీదుగా వైట్ కోట్ల అందజేత



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వైద్య విద్యలో అడుగు పెడుతున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో వైట్ కోట్ వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అపోలో హాస్పిటల్స్ గైనకాలజీ గౌరవ ప్రొఫెసర్ డాక్టర్ రూమా సిన్హా విద్యార్థులకు వైట్ కోట్లు అందజేశారు. ఈ వేడుకలకు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సీఓఓ అపర్ణా రెడ్డి హాజరయ్యారు.

'వైట్ కోట్ వేడుక' అనేది మెడికల్ కాలేజీలో చేరడం ద్వారా ఈ గొప్ప వత్తిలోకి వేస్తున్న తొలి అడుగులు. విద్యార్థులకు ఒక చిరస్మరణీయమైన అనుభవాన్ని ఇస్తాయి. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ 2024 బ్యాచ్‌కు చెందిన 150 మంది విద్యార్థులు వైద్య వత్తిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులకు స్వాగతం పలికారు. వైట్ కోటులను ధరింపజేశారు. తర్వాత హిప్పోక్రేట్స్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కే మనోహర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకులు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్ 85వ జయంతి వేడుకలను సమాజ్‌వాదీ పార్టీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ రోడ్‌నెం. 36లోని పార్టీ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ సమాజ్‌వాదీ పార్టీ నేత దండుబోయిన నిత్య కళ్యాణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నేతలు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. నగరంలోని పేదల ఆకలి దాహార్తిని తీర్చేందుకు బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, నీలోఫర్, నిమ్స్, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్‌యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ములాయం సింగ్ యాదవ్ ఎంతో ఖ్యాతిని గడించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు కషి చేస్తామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సమాజ్‌వాదీ పార్టీని బలోపేతం చేసేందుకు త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నేతత్వంలో పార్టీ ప్రభుత్వంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా సమితి అధ్యక్షులు మదిరె నర్సింగ్‌రావు మాదిగ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



యూజీసీ - ఎంఎంటీటీసీ డైరెక్టర్‌గా ప్రొ. విజయ్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ యూజీసీ - ఎంఎంటీటీసీ నూతన డైరెక్టర్‌గా సైన్సు కళాశాల కెమిస్ట్రీ ప్రొ. విజయ్ కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం ఓయూ వీసీ ప్రొ. కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ప్రొ. విజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు యూజీసీ డీన్ ప్రొ. లావణ్య,ఓయూ ఔట అధ్యక్షుడు ప్రొ.మనోహర్ ,ప్రొ. రాం చందర్ ,ప్రొ. గంగాధర్ , ప్రొ. గిరి, ప్రొ. జలపతి , ప్రొ. పద్మావతీ ,ప్రొ. కవిత ,ప్రొ. విజయ చరణ్ ,ప్రొ. స్వాతి, ప్రొ. జలపతి, డా.నాగవేణి , ప్రొ.విజయ్ కుమార్ ,ప్రొ. మురళీధర్ రెడ్డి,ప్రొ.సక్రమ, ప్రొ. లక్ష్మ రెడ్డి , ప్రొ. సోమేశ్వర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

డైరెక్టర్‌గా ప్రొ.డి. రాజ శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ ప్రొ.డి.రాజ శేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్టేట్ సెల్ ఇన్‌చార్జి డైరెక్టర్ గా నియమిస్తూ ఓయూ వీసీ ప్రొ. కుమార్ నియామక పత్రం అందజేశారు. ప్రొ. రాజ శేఖర్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రపతిని కలిసిన చేతన



నవతెలంగాణ-ఓయూ

నగరానికి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును శుక్రవారం బేగంపేట్ విమానాశ్రయంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు పలికారు.

ఘనంగా ఎన్‌సీసీ డే సెలబ్రేషన్స్

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు , పండ్లు పంపిణీ



నవతెలంగాణ -పోచారం

ఎన్‌సీసీ డే సందర్భంగా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం నారపల్లి చైతన్య రెసిడెన్షియల్ హై స్కూల్ ట్రూప్ నెంబర్ 38 విద్యార్థులు లారీ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధాశ్రమంలోని వ్యక్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులు విద్యార్థులను చూసి తమ మనుమరాళ్లను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. వారితో గడిపిన క్షణాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం వృద్ధులకు అరటి పండ్లు, బియ్యం సంచులు, ఆపిల్స్, గుడ్లు, 40 చీరలు, 20 నైటీలు 20 పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 92 మంది విద్యార్థులతో పాటు మూడవ అధికారి ఎస్‌వి భారతి ఉన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తన పెండ్లి రోజు సందర్భంగా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞాపికను అందచేశారు. అనంతరం ముఖ్యమంత్రి డిప్యూటీ మేయర్ దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కే.చెన్నారెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం సెక్రటరి యేట్‌లోని తన ఛాంబర్‌లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుతో కలిసి నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన నాయకులు కే చెన్నా రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పను లు చేపడుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ మాత్రం ఏదో రకంగా ప్రజలను రెచ్చగొ డుతూ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి వెళ్ళకుండా చేయాలనే కుట్ర చేస్తోంద న్నారు. వారి ప్రయత్నాలను తిప్పి కొట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆర్యవైశ్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా

నవతెలంగాణ-కీసర

కీసర మండల కేంద్రంలోని మోరుగు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేదలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరండి

కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్ బీ

కార్మికుడు సోమయ్య కుటుంబానికి రూ.1.30లక్షలు అందజేత



నవతెలంగాణ-జవహర్‌నగర్

కార్మికులు అందరూ కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసుకోవాలని కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్‌బీ అన్నారు. జవహర్ నగర్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎలక్ట్రీషియన్ సోమయ్య శుక్రవారం మృతి చెందారు. ఆయన అకాల మృతి కారణంగా కార్మిక సంక్షేమ బోర్డు నుండి రూ.1.30 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డు కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరి సంక్షేమ బోర్డు అందించే సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. గత ప్రభుత్వం పదేండ్ల పాలనలో డబల్ బెడ్ రూం ఇల్లు, కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వకపోగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించిందన్నారు. అందుకే ప్రజలు బుద్దిచెప్పి కాంగ్రెస్‌కు అధికారమిచ్చారని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలు అమలు చేస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారని, హామీల అమలులో నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల సమాఖ్య ఇన్‌చార్జి ఎస్ కే మీరా, లలిత తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట



మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర


దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో 4వ వార్డులో ఎమ్మెల్సీ నిధులు రూ.30 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరెందర్ రెడ్డి, డీఈఈ బాల మురళీ, కౌన్సిలర్ మంగల్‌పురి వెంకటేష్, నాయకులు వసుపతి శ్రీకాంత్‌గౌడ్, కాలనీ ప్రెసిడెంట్‌లు ఉన్నారు.

ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయించాలని వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని కేసీఆర్ పార్కు వద్ద ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయించాలని కోరుతూ ఐఎన్టీయూసీ మున్సిపల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎర్ర విజయ్‌రావు ఆధ్వర్యంలో కమిషనర్ నాగిరెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర విజయ్‌రావు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పార్కులో ఏర్పాటు చేయనున్నట్లుగా తమకు తెలిసిందని అన్నారు. ఆ విధంగానే ఆటో స్టాండ్‌కు అంబేద్కర్ విగ్రహం వద్ద స్థలం కేటాయించాలని కోరారు. తాము ఎన్నో రోజులుగా మేడ్చల్ పట్టణంలో ఆటో నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆటో డ్రైవర్లు నాగేందర్, ఇస్లాంల్, సత్యనారాయణ, కిషోర్, గణేష్ తదితరులు న్నారు.



అల్వాల్ డివిజన్‌లోని వెంకటరమణ కాలనీలో చెట్లను నరికివేస్తుండగా చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ స్తంభాలు రోడ్డుపై పడ్డాయి. దీంతో కొంతసేపు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి ఎలక్ట్రికల్ ఏడీఈ రామాచారితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు కరెంట్ సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అధికారి సమ్మయ్య, సజీద్,ఉన్నారు. - నవతెలంగాణ-అల్వాల్

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- **ఐద్వా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు సృజన**



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చెయ్యాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పోరాటాలు ఉంటాయని ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సృజన అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా పోరాటు చేస్తామని తెలిపారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల కమిటీ సమావేశాన్ని మల్కాజిగిరిలోని సీపీఐ (ఎం) పార్టీ కార్యాలయంలో లక్ష్మి పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సృజన, మల్కాజిగిరి మండల కార్యదర్శి పి.మంగ హాజర య్యారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ.. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు మానవ హక్కులే మహిళల హక్కులుగా మహిళల సమస్యల మీద సదస్సులు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని అరికట్టాలని, మహిళల మీద హింస విపరీతంగా పెరిగిందని, హింసకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో మహిళలపై దాడులు పెరగడం దారుణమని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు నాగమణి, మండల కమిటీ సభ్యులు పద్మ, నజీమా, షాహిన్, రాజ్యలక్ష్మి, సుజాత, లలిత, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానగర్‌లో సీపీఐ(ఎం) నాయకులు ఆదిరెడ్డి సంతాప సభ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలోని కృష్ణానగర్‌లో సీపీఐ(ఎం) నాయకులు ఆదిరెడ్డి సంతప సభను కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆదిరెడ్డి దశ దినకర్మ సందర్భంగా నిర్వహించిన సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం హాజరై మాట్లాడుతూ.. హెచ్‌ఎంటీ బేరింగ్ పరిశ్రమల్లో ఆదిరెడ్డి కార్మికుల ప్రయోజనాల కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. తాను ఉన్న నివాస ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఎలాంటి మచ్చలేని నాయకుడిగా నిస్వార్ధ సేవతో ఎప్పుడూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పనిచేసేవారని అన్నారు. కాలనీలో రోడ్ల సమస్య, నీళ్ల సమస్య, డ్రయినేజీ, విద్యుత్ సమస్య, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ పెన్షనర్స్ సమస్యల పైన నిరంతరం పనిచేసే వారని అన్నారు. తన ఇంటి ముందు రోడ్డు లేకపోయినా కాలనీ మొత్తం రోడ్లు వేసిన తర్వాతనే తన ఇంటి ముందు రోడ్డు వేయించుటకు ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. అంత నిస్వార్థంగా పనిచేసిన మచ్చలేని నాయకుడు ఆదిరెడ్డి లేని లోటు తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు. మనమందరం ఆయన బాటలోని ఆదర్శంగా జీవించాలన్నారు. అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని చెప్పారు. కాగా సభను ఆదిరెడ్డి సహచరుడు పిఎస్ఎన్ మూర్తి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, హైదరాబాద్ సెంటర్ సిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, కృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి , ఆసరా కమిటీ నాయకులు రామచంద్రమూర్తి, డాక్టర్ నాగేశ్వరరావు, పెన్షనర్ అసోసియే నాయకులు సిహెచ్ దేవిరెడ్డి, ఎస్‌బీ కాలనీ మీర్ పేట కార్పొరేటర్ ప్రభుదాసు, మాజీ కార్పొరేటర్లు గొల్లూరు అంజయ్య ,శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌ఎంటి నగర్ మ్యాజిక్ కౌన్సిలర్ జి. రామ్ కోటేశ్వరరావు రెడ్డి సంఘం అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, సోమయ చారి కోటేశ్వరరావు, ఆదిరెడ్డి కుమారుడు నరేందర్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొని నివాళులర్పించారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- **జలమండలి అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వినతి**



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మారేడ్ పల్లి జీఎం వినోద్ కుమార్‌ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, హిల్ టాప్ కాలనీ, రామాంజనేయ నగర్, బిహారి బస్తీ, తదితర ప్రాంతాలలో వారానికి ఒకసారి మంచినీటి సరఫరా అవుతుందని దానివల్ల గుక్కెడు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీనికి స్పందించిన ఖైరతాబాద్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, అలాగే మారేడ్‌పల్లి జీఎం వినోద్ కుమార్, డీజీఎం విద్యాసాగర్‌లు స్పందిస్తూ వారం రోజులలో మంచినీటి ఎద్దడిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాలు, స్థానిక బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాలల గర్జనను జయప్రదం చేయాలి

- **మేడ్చల్ జిల్లా మాల మహానాడు కన్వీనర్ పరుశురాం**
- **జాతీయ మాలల పాదయాత్ర కరపత్రం విడుదల**



నవతెలంగాణ-శామీర్‌పేట

మాలల సింహ గర్జన జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా మాల మహానాడు కన్వీనర్ గుజ్జుక పరుశురాం అన్నారు. శుక్రవారం శామీర్ పేట మండల కేంద్రంలో జాతీయ మాలల పాదయాత్ర, మాలల సింహ గర్జన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఉమ్మడి శామీర్‌పేట్ మండలంలో పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సింహ గర్జనకు మాల సోదరులు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు శామిర్ పేట మండల అధ్యక్షులు బొమ్మర్ల నాగరాజు, జనరల్ సెక్రటరీ నిరూడి బాలేష్, యువజన నాయకులు బుర్క వెంకటేష్, మండల నాయకులు వజ్జల మురళీ, మోహనకృష్ణ, లింగం, సుధాకర్, నరేష్, మూఢుచింతలపల్లి మండల నాయకులు వెంకటేష్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ , యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణను కుదించాలని భారీ ర్యాలీ

100 ఫీట్ల నుంచి 60 ఫీట్లకు తగ్గించాలంటూ

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్‌లో రోడ్డు విస్తరణను వంద ఫీట్ల నుండి అరవై ఫీట్లకు తగ్గించాలని, చెన్నాపురం చౌరస్తా నుండి జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం వరకు స్థలం కోల్పోయిన బాధితులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూల మాలలు వేసి తమకు న్యాయం చేయాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బాధితులు మీడియాతో మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు విస్తీరణలో ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలనీ, అదే విధంగా చెన్నాపురం చౌరస్తా నుండి బీజేఆర్ నగర్ కమాన్ వరకు ప్రభుత్వం తీసుకున్న 100 ఫీట్ల రోడ్డు విస్తీరణ నిర్ణయం మార్చుకొని 60 ఫీట్ల రోడ్డు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు రోడ్డు విస్తరణ పనులు ఆపేయాలని కోరారు.

పలు ప్రాంతాల్లో ప్రజాపాలన కళాయాత్ర



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 'తెలంగాణ సాంస్కతిక సారథి' కళాకారుల 2 బందాలు "ప్రజా పాలన కళాయాత్ర" శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా బాచుపల్లి మున్సిపల్ పరిధిలోని బాచుపల్లి నిజాంపేట, ప్రగతినగర్ పరిసర ప్రాంతాలు, శామిర్‌పేట మండలం తూముకుంట మున్సిపాలిటీ తూముకుంట, మందాయిపల్లి, దేవరయంజాల్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ సిబ్బంది పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి పరిధిలోని మైసమ్మగూడ నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ సైన్స్ కృత్రిమ మేధ విభాగానికి చెందిన ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమారి విశ్రుతకు బంగారు పతకం వరించింది. ఇటీవల నగరంలోని కాచిగూడ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు రాష్ట్ర స్థాయి 69కేజీల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి చాలా మంది విద్యార్థులు హాజరు కాగా ఆఖరి ఆవృతం వరకు కుమారి విశ్రుత బరిలో నిలబడి 9మందితో పోటీ పడి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులు తమ కళాశాలలో చదవడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. నేటి ప్రపంచంలో విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. తద్వారా వారికి శారీరక ధృఢత్వంతో పాటు మనో వికాసం కలుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మెన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి,కోశాధికారి త్రిలోక్ రెడ్డి,కళాశాల డైరెక్టర్ డా.ఎ మోహన్,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ డా.కె పురుషోత్తం ప్రసాద్, పి.డి.వంశీ కృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు కుమారి విశ్రుతని అభినందించి సత్కరించారు.

ఘనంగా నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ 22 వ డివిజన్ కార్పొరేటర్ భీం రెడ్డి నవీన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు పీర్జాదిగూడ మేయర్ ఆమర్‌సింగ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరి హర పుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో అయప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.

విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత



- **నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి**

నవతెలంగాణ-కీసర

విద్యార్థులకు క్రీడాపరికరాలు అందజేయడం అభినందనీయమని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పోతంశెట్టి వెంకటేశ్వరరావు అందజేస్తున్న స్పోర్ట్స్ కిట్ పంపిణీ కార్యక్రమానికి చైర్మెన్ హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. శ్రేయోభిలాషి వ్యవస్థాపకులు శ్రీవిష్ణు జగతి గొప్ప మనుసుతో స్థాపించిన సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. నాగారంలోని స్కూల్‌కు స్పోర్ట్స్‌కిట్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ముందు టముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, స్కూల్ హెడ్ మాస్టర్ రాములు, బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ శ్యామ్ సుందర్ శర్మ, బీజేపీ మున్సిపల్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, కౌన్సిలర్ శ్రీనివాస్, దీపక్ తివారి, రవీందర్‌రెడ్డి, నాగరాజు, కిషోర్, సూర్యశేఖర్‌రెడ్డి, తదితరులున్నారు.

కాలనీ గుర్తుల సైన్ బోర్డు ప్రారంభం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ తిరుమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలనీ గుర్తుల సైన్ బోర్డును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి స్థానిక సమస్యపై కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీలోని ప్రధాన సర్కిళ్లలో ఈ బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా కాలనీ కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు, గృహాలు, అపార్టుమెంట్లు, దేవాలయాలు తదితర చిరునామాలు సులువుగా గుర్తించవచ్చని తెలిపారు. మిగతా కాలనీలు కూడా ఇలాంటి సులభతరమైన పద్ధతులు పాటిస్తే చిరునామాలు గుర్తించవచ్చన్నారు. కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, శ్రీనివాస్, జై సింగ్ ఠాకూర్, కృష్ణమోహన్, మురళీకృష్ణ, కృష్ణమూర్తి, సీహెచ్ రాజు, బీడీ దాస్, డీఎల్ ప్రసాద్, శేఖర్, కర్ణాకర్, రఫీక్, రమణ గుప్తా, శివ కుమార్ గుప్తా, రంగ సాయి, నారాయణ, రవి ప్రభు, నాయకులు జంపాల్ రెడ్డి, జైపాల్ నాయుడు, బాలరాజు, రామకృష్ణ, వసంతరావు, నరసింహ గౌడ్, దండెం నరేందర్ పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో హైడ్రా అధికారుల పర్యాటన

పార్కు స్థలాల కబ్జాలపై దర్యాప్తు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో హైడ్రా అధికారులు పర్యటించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 3వ డివిజన్ సత్యనారాయణ పురం, సాయిప్రియా, సాయిఐశ్వర్య కాలనీల్లోని ప్రభుత్వ భూములు, పార్కు స్థలాల కబ్జాలపై స్థానిక కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన హైడ్రా అధికారులు శుక్రవారం పలు కాలనీల్లో పర్యటించి కబ్జాలకు గురైన పార్కు స్థలాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ.. స్థానిక కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పర్యటించి నిజనిజాలను తెలుసుకున్నామని తెలిపారు. ఇక్కడి పరిస్థితులను అధికారులకు వివరిస్తామని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ సత్యనారాయణ పురం, సాయిప్రియా, సాయి ఐశ్వర్య కాలనీల్లో కోట్ల రూపాయల విలువ చేసే పార్కు స్థలాలను కొందరు కబ్జాదారులు అప్పనంగా నొక్కేయ్యాలని చూస్తున్నారని గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేస్తే ఎవరూ స్పందించలేదన్నారు. ఇప్పుడు హైడ్రా కమిషనర్‌కు కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయగా అధికారులు దర్యాప్తు కోసం వచ్చారని చెప్పారు. ఇప్పటికైనా పార్కు స్థలాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, దేశగొని శ్రీనివాస్ గౌడ్, జైహింద్ గౌడ్, మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని స్థానికులు వినియోగించుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో శుక్రవారం కాప్రా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు జగదీష్ చారి సమన్వయంతో నిర్వహించగా ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో లయన్స్ డిస్ట్రిక్ట్320సి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఇన్నారెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కే.కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డా. అనిల్, దమ్మాయిగూడ పద్మ సాయి డెంటల్ డాక్టర్ దినేష్ సమక్షంలో కళ్ళ పరీక్షలు, దంతాల పరీక్షలు, సియాన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్లు కాన్సర్ పరీక్షలు, విజయా డయాగ్నోస్టిక్స్ బృందం బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 16 మందికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారని తెలిపారు. 119మంది అన్ని పరీక్షలు చేయించుకోగా, 100 మందికి పైగా మహిళలు ఆధునికమైన థర్మోగ్రాఫ్ విధానంలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సభ్యులు సురేష్, సునీల్, ఆర్సీ మనోజ్ కుమార్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించిన నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని విశ్రుత



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ కృత్రిమ మేధ విభాగానికి చెందిన ప్రథమ సంవత్సరంలో చదువుతున్న కుమారి విశ్రుత ఇటీవల కాచిగూడ విక్టోరియా ప్లే గ్రౌండ్ నందు ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 69 కేజీల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొనగా 9మందితో పోటీ పడి బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. కళాశాల కార్యదర్శి జే. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కళాశాలలో చదవడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ డా. ఏ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ డా. కె పురుషోత్తం ప్రసాద్, పి.డి. వంశీ కృష్ణ, విభాగాధిపతులు, అధ్యాప కులు విద్యార్థులు కుమారి విశ్రుతని అభినందించి ఘనంగా సత్కరించారు.

'ఎన్‌పీఎస్‌ఎస్' మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ హైదరాబాద్ ద్వారా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రగతిశీల రైతులకు ఎన్‌పీఎస్‌ఎస్ మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్‌పీఎస్‌ఎస్ (నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్) మొబైల్ అప్లికేషన్ ఉపయోగాలు, తెగుళ్ల నిర్వహణలో దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ యాప్‌ని ఉపయోగించడం ద్వారా రైతులు ఎలాంటి ఆలస్యం లేకుండా తెగులును సులభంగా గుర్తించవచ్చు. తక్షణ నియంత్రణ చర్యలను అనుసరించవచ్చు. ఇది పురుగుమందుల ఖర్చులు తగ్గిస్తుంది. తెగులును సకాలంలో నిర్ధారిస్తుంది. ఇది తెగులును సమర్థవంతంగా పర్యవేక్షించడానికి కూడా ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా తక్షణమే సలహాలను పొందుతారు. ఈ మొబైల్ అప్లికేషన్ లైవ్ ప్రదర్శన కోసం క్షేత్ర సందర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్.సునిత, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఎస్.హెచ్చప్పగౌడ, టీటీ బసవన్నెప్ప సీఐపీఎంసీ, హైదరాబాద్ నుంచి పాల్గొన్నారు. జిల్లా నుంచి జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ, ఏడీఏ ఎస్.ఎం. వెంకట రామిరెడ్డి, ఎం.శిరీష, అన్ని మండల ఎంఏఓలు పాల్గొన్నారు.

ఖాజాకుంట ఎస్టీపీ పరిశీలించిన ఈడీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్టీపీల ప్రాజెక్టులో భాగంగా జలమండలి నిర్మిస్తున్న ఖాజా కుంట ఎస్టీపీని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఈడీ ఎస్టీపీ నిర్మాణ పనులు పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఈడీ అన్నారు. ఎస్టీపీ ప్రాంగణంలో అంతర్గత రోడ్లు, లైటింగ్, సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. కార్యకలాపాల నిర్వహణకు అడ్మిన్ బిల్డింగ్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీ సీజీఎం పద్మజ, డీజీఎం, మేనేజర్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



● జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్‌లో జరుగుతున్న వీడీసీసీ రోడ్డు పనులను శుక్రవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేస్తూ నూతనంగా రోడ్డు వేసేటప్పుడు నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ వర్షపునీరు ఎక్కడా ఆగకుండా లెవెలింగ్ పాటించాలని తెలిపారు. ఈ మేరకు రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిం చాలని, లేని ఎడల అధికారులపై చర్యలు తీసు కుంటామని తెలిపారు. బస్తీల అభివృద్ధికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో స్థానిక బస్తీలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా కార్పొరేటర్ కార్యాలయంలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ సునీల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, వినాయక నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధిరాములు, స్థానికులు నర్సింహా రెడ్డి, ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి , దిట్టకవి గౌతమ్ తదితరులున్నారు .

బీసీ కమిషన్ బహిరంగ విచారణను విజయవంతం చేయాలి

● అధికారులతో సమీక్షలో హైదరాబాద్ జిల్లా డీఆర్వో వెంకటాచారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వెనుకబడిన తరగతుల స్థితిగతులు తెలుసుకునేందుకు బీసీ కమిషన్ నేడు నిర్వహించనున్న బహిరంగ విచారణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో శనివారం జరగనున్న బీసీ కమిషన్ బహిరంగ విచారణ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్, సెక్రటేరియల్, వ్యాలిడేషన్, నోటరీ డెస్క్ బృందాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ఆయా బృందాలు చేపట్టవలసిన పనులను దిశ నిర్దేశం చేశారు. అనం తరం డీఆర్వో మాట్లాడుతూ బహిరంగ విచారణను విజయవంతం చేయడానికి వివిధ టీమ్స్ తమ విధులను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. టీం లీడర్లు వారికి కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటు పాట్లకు తావు ఇవ్వకుండా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. బహిరంగ విచారణ కార్యక్రమాన్ని పూర్తిగా రికార్డింగ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి ఆశన్న, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అనంతం, డీపీఆర్వో అబ్దుల్ కలీం, కలెక్టరేట్ ఏవో సదానందం, బీసీ సహాయ సంక్షేమ అధికారులు పి.నరసింహులు, ఎస్‌హెచ్‌వోలు, డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కేంద్ర మంత్రి



నవతెలంగాణ, కేపీహెచ్‌బీ

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు రవితేజ, విద్యల వివాహానికి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్య నారాయణ, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ , కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, లక్ష్మీనారాయణ, రేష్మ, ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్, అక్బర్, శివ చౌదరి, నితిన్, బండి సుధా, పొన్నం రజిత, మనీ మనీ, రాణి, సుభాష్ గౌడ్, కిట్టు, సంధ్య, పులి, శివ, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని ఆయన స్వగృహంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలందరికీ పథకాలు చేరే విధంగా చూడాలన్నారు.

నవతెలంగాణ-బాలానగర్

ఆల్ ఇండియా డీమ్డ్ యూనివర్సిటీ కెరీర్ ఫెయిర్ -2024



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దీక్ష కాలేజెస్ మేనేజింగ్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో 'కెరీర్ ఫెయిర్' శుక్రవారం కొంపల్లి హొటల్ ఎస్‌పీజీ గ్రౌండ్‌లో దీక్ష జూనియర్ కళాశాల, ఎడ్యుకేషన్ అరేనా సంయుక్తంగా 'ఆల్ ఇండియా డీమ్డ్ యూనివర్సిటీ కెరీర్ ఫెయిర్ -2024' ను నిర్వహించారు. దీక్షా కాలేజ్ కొంపల్లి, ఈసీఐఎల్ దీక్ష కాలేజ్ 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు యూనివర్సిటీల ప్రొఫెసర్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సుర రవిచంద్ర రెడ్డి విద్యార్థులకు పలు మార్గదర్శకాలు చేశారు. ఈ ఫెయిర్‌లో భారతదేశంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు అయిన ఎస్ఆర్ఎం, అమృత, బెన్నెట్, గీతం, అమిటి, చండీగఢ్ ఎంఐటీ తదితర యూనివర్సిటీలు పాల్గొన్నాయి. కొంపల్లిలో ఉన్న వివిధ కళాశాలల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించిన ఎం. శ్రీకాంత్ , శ్రీనివాస్, దీక్ష కాలేజ్ స్టాఫ్ మెంబర్స్ అందరూ కలిసి విజయవంతం చేశారు.

పెండింగ్ రోడ్డు పనులను తర్వగా పూర్తి చేయాలి



● కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద, ప్రధాన రహదారిలో నిర్మాణ పనులు పూర్తయిన నూతన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరు వైపులా అంచుల వద్ద మట్టితో నింపాలని, క్యూరింగ్ చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజీ రెడ్డి, పోశెట్టి గౌడ్, వాలి నాగేశ్వరరావు, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషి వల్ల సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులు

● మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి వల్లే మూసాపేట్ డివిజన్ ఇందిరానగర్‌లో సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభమైనవని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తెలిపారు. రోడ్డు పునరుద్ధరణ వల్ల కొన్ని ఇండ్లు రోడ్డు లెవెల్ కంటే దిగువకు చేరి, వర్షాకాలంలో ముంపు సమస్య తలెత్తే అవకాశం ఉందని, అంతేకాకుండా చాలా రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందని, స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్‌ని సంప్రదించడంతో వెంటనే ఆ ప్రాంతంలో పర్యటించి, స్థానికుల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. ఫోన్‌లో అధికారులకు సమస్యను వివరించి, స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు కూడా అక్కడికి చేరుకొని, స్థానికులకు దాదాపు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కలుషిత నీటి సరఫరా నివారణకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, ఎఈలు రంజిత్, వర్షిని, తుకారాం, రాజు నర్సింహ, ప్రభాకర్, మంగమ్మ, బాలరాజు, యాదిలాల్, కృష్ణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లి గ్రామంలోని పాత శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులతో కలిసి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు దంపతులు, అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జేఎన్టీయూహెచ్‌లో స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ జట్లు ఎంపిక



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్‌లో మెన్ అండ్ ఉమెన్ ఆల్ ఇండియా సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో స్విమ్మింగ్ మెన్ అండ్ ఉమెన్ టేబుల్ టెన్నిస్ మెన్ జట్లను ఎంపికయ్యారు. జేఎన్టీయూ హెచ్ పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టును కూడా ఎంపిక చేశారు. జేఎన్టీయూహెచ్ ఈ ప్రక్రియలో సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ దిలీప్ మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన స్విమ్మింగ్ క్రీడాకారులు డిసెంబర్ 21 నుండి 23 వరకు ఎస్ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చెన్నైలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తమిళనాడులో డిసెంబర్ 10వ తేదీ నుండి 14వ తేదీ జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్‌లో ఈయొక్క జట్టు పాల్గొంటుందని తెలిపారు.

24న భట్రాజు సంఘం కార్తీకమాస వనభోజన వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ భట్రాజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న ఆదివారం 21వ వార్షిక కార్తికమాస వనభోజన మహోత్సవ వేడుకలు గాజులరామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, తంగేళ్ల రాధాకృష్ణ భట్‌లు శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల కుల బంధువులు పెద్ద సంఖ్యలో ఈ వనసమారాధన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు, ఆ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు హాజరవుతారని తెలిపారు. కుటుంబ, వివాహ పరిచయ వేదికతో పాటు మెరిట్ సాధించిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

జేఎన్టీయూహెచ్‌లో బ్లూ టీం సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూయర్‌షిప్ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ నిపుణులతో రెండు రోజుల 'బ్లూ టీం సైబర్ సెక్యూరిటీ' వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్‌కు ముఖ్య వక్తగా సెక్యూరిటీ కన్సల్టెంట్ ఎంటర్ సాఫ్ట్ సొల్యూషన్స్ జయకృష్ణ పాల్గొన్నారు. బలమైన, యూనిక్ పాస్‌వర్డ్‌ను ఉపయోగించడం, నకిలీ ఇమెయిల్స్ , లింక్స్ క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండడం, రద్దీ బహిరంగ వైఫై నెట్‌వర్క్లను ఉపయోగించకుండా ఉండటం, యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌లను పునరుద్ధరించుకోవడం, వ్యక్తి గత సమాచారాన్ని షేర్ చేయడంలో జాగ్రత్తగా ఉండటం అనే అంశములపై వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 62 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో కరెంటు అంతరాయం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యుత్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ కైత్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బాలాజీనగర్ ఎఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జనతా నగర్ ఫీడర్ పరిధిలో కైత్లాపూర్ గ్రామం, రాఘవేంద్ర బస్తీ, 15వ దశ అమ్మవారి ఆలయం వెనుక వైపు ప్రాంతం, సర్దార్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

వాయుసేన, అగ్నిపథ్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-దుండిగల్

దేశ రక్షణ సైన్యంలో చేరి దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత నేటి తరం యువత పై ఎంతగానో ఉందని భారత దేశ డిఫెన్స్ వాయు వింగ్ కమాండర్ గురు ప్రీతి తెలిపారు. శుక్రవారం కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వాయుసేన సదస్సుకి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు వాయుసేన గురుంచి వివరించారు. భారతదేశ యువత వాయు సేనలో చేరడానికి కనీస అర్హతలు అగ్నిపథ్ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. నేటితరం విద్యార్థులు వాయు సేనాలో చేరడానికి మోటివేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్. ప్రభాకర్, వాయు వింగ్ కమాండర్ సందీప్, ప్రొఫెసర్ ఫాదర్ విన్సంట్ , సెయింట్ ఆంథోనీ గ్రూప్స్ డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు, విద్యార్థులు, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు

● బాలానగర్ ఏసీపీ హనుమంతరావు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ర్యాంగింగ్ వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపు తుందని, ర్యాగింగ్‌తో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం కఠినమైన శిక్షలు తప్పవని బాలానగర్ ఏసీపీ హనుమంత రావు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ భాగ్యారథి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ నిరోధక చట్టంపై బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో ర్యాగింగ్‌పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్‌లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకోరావాల న్నారు. విద్యార్థి నుల పట్ల గౌరవంగా ఉండాలని ఆయన సూచించారు. కళాశాల యజమాన్యం ప్రతి విద్యార్థి భద్రతకు సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ డిఐ కనకయ్య, ఎస్ఐ నాయుడు, ఎస్ఐ హరీష్, ఎస్ఐ సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్ గోవిందా రెడ్డి, డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, డైరెక్టర్ రమేష్ బాబు, కళాశాల లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

● ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థానిక సమస్యలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శుక్రవారం పర్యటించారు. ఈ మేరకు ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థానికులు ఫోన్ ద్వారా పారిశుధ్యంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గౌతమ్ నగర్ కు విచ్చేసి స్థానికులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జవాన్లను పిలిపించి వెంటనే పారిశుద్ధ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని జలమండలి మేనేజర్ అనిల్ కుమార్‌కు ఫోన్ ద్వారా చేసి శిథిలావస్థకు చేరిన డ్రయినేజీ మ్యాన్ హోళ్ళను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బస్తీలలో నెలకొన్న సమస్యలపై అధికారులు స్పందించి డివిజన్ల పరిధిలోని అభివృద్ధి పనుల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని, బస్తీలలో స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకు తెస్తే వాటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సతీష్ గౌడ్ బస్తి వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, రామానంద్, జగన్, పాండు నాయక్, భాగయ్య, ఆనంద్ గౌడ్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఎల్బీనగర్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగుపయనంలో వెళుతుండగా...శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయంలో జీహెచ్ఎంసీ బీజేపీ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా, బద్దం ప్రేమ్ మహేశ్వర్ వీడ్కోలు పలికారు. రాష్ట్రపతిని కలిసే అవకాశం లభించినందుకు రాష్ట్రపతికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

పంచాయతీ కార్యదర్శి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

టీపీఎస్ఏ



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

పంచాయతీరాజ్ కార్యదర్శి రమేష్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీఎస్ఏ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ ఇన్ఫార్మర్ అనే నెపంతో పంచాయతీరాజ్ కార్యదర్శి రమేష్‌ను హత్య చేయడం తనను ఎంతో బాధించిదని అన్నారు. రమేష్ కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి, ఆయన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శిలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వెంటనే పంచాయతీ కార్యదర్శులకు పోలీస్‌లు రక్షణ కల్పించాలని కోరారు.

రాచ కాల్వను సర్వే చేయాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

రాచ కాల్వను సర్వే చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామ రైతులతో ఎమ్మెల్యే తన కార్యాలయంలో వారం రోజుల కిందట ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ అధికారులచే మరో సారి తన కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రంక్ లైన్ కోసం మలివిడత దాదాపు 2 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. కాంట్రాక్టర్ కూడా ట్రంక్ లైన్ పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కావున మరోసారి రాచ కాలువ మొత్తం సర్వే చేయించి, యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాచ కాలువ సర్వే త్వరగా పూర్తి చేసి.. వచ్చే వర్షాకాలం లోపు ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు శుక్లాజ, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభను విజయవంతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్



నవతెలంగాణ- చంపాపేట్

హైదరాబాద్ సౌత్ జిల్లా సీపీఐ(ఎం) నాలుగో మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి అబ్బాస్ కోరారు. తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ సౌత్ జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్నం సీపీఐ(ఎం) ఆఫీస్ ఎదుట జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎండి అబ్బాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ ప్రాంతంలో అనేక పోరాటాలు, కార్యక్రమాలు చేసినట్టు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. మూసీ హైడ్రా ఫార్మాసిటీ పేరుతో ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విట్టల్ మీనా, సీపీఐ(ఎం) మలక్‌పేట్ యాకుత్‌పురా కార్యదర్శి ఎం.బాలు నాయక్, జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ కుమార్, కోటయ్య, సత్తార్, రాజ్ కుమార్, ప్రసాద్ లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి నగర్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ - హస్తినాపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద గల పరిసరాల్లో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చౌరస్తా మీదుగా దాదాపు 50 కాలనీవాసులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఉదయం మరియు సాయంత్రం వేళల్లో, వివాహాలు ఉన్న రోజుల్లో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ విషయాన్ని గతంలో చుట్టుపక్కల కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. దానిలో భాగంగా నేడు తెలంగాణ చౌరస్తా నందు పర్యటించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు పక్కనే ఉన్న కృష్ణ వాటర్ ఛాంబర్, ట్రాన్స్ఫార్మర్స్, స్తంభాలు వెనక్కు జరిపి రోడ్డు వెడల్పు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి అయితే ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బీఎన్‌రెడ్డి నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సుమన్ గౌడ్, అనిల్ చౌదరి, ప్రభాకర్ రెడ్డి, పొగుల రాంబాబు, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జోన్ నారాయణలో జోనల్ స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-హయత్‌నగర్

జోన్ నారాయణ స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను నారాయణ ప్రీమియర్ లీగ్ అనే పేరుతో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రాచకొండ డీసీపీ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ వనస్థలిపురం నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు అత్యున్నతమైన అకాడమిక్ కరిక్యులంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు రవీంద్ర బాబు, మనోహర్ రెడ్డి, రమణారెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగ అధ్యక్షులు శివరంజని, మహేశ్వరి, మీనా, అకాడమిక్ డీన్స్, కో-ఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్, అధ్యక్షులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయండి

- డీఈవోకు పీఆర్‌టీయూటీఎస్ విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వేసవి సెలవులలో జరిగినటువంటి 2024 పార్లమెంట్ ఎన్నికలతో పాటు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు(ఎర్నడ్ లీవ్స్) మంజూరుతో పాటు దసరా సెలవుల్లో టాస్ పరీక్షలను నిర్వహించిన సిబ్బందికి సీసీఎల్‌ను మంజూరు చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి వి.అశోక్ ఖైరతాబాద్ మండల అధ్యక్షులు చంద్ర రావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో ఆర్.రోహిణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై డీఈవో స్పందిస్తూ.. త్వరలో సంపాదిత సెలవులు మంజూరు చేసేలా ఉత్తర్వులు ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

సురేందర్ రెడ్డి కూతురు రిసెప్షన్‌లో ప్రముఖులు



నవతెలంగాణ- నాగోల్

కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు అనంతుల సురేందర్ రెడ్డి రెండో కూతురు జాన్వి, యశ్వంత్‌రెడ్డి రిసెప్షన్‌ను నగరంలోని ఓ కన్వెన్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి, ఇతర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి..శుభాకాంక్షలు తెలియజేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో

నూతన పండ్ల మార్కెట్ ఏర్పాటు

రైతులకు మౌలిక వసతుల కల్పనకు కృషి

ఏఎంసీ పాలకవర్గంతో కలిసి కోహెడ ప్రాంతాన్ని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంచాలకులు పి.ఉదయ్ కుమార్ ఐఏఎస్





నవతెలంగాణ -అబ్దుల్లాపూర్‌మెట్

అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడలో నూతన పండ్ల మార్కెట్ ను నిర్మిస్తామని వ్యవసాయం, మార్కెటింగ్ సంచాలకులు పి. ఉదయ్ కుమార్ ఐఏఎస్ అన్నారు. శుక్రవారం గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్ భాస్కర చారి, కమిటీ సభ్యులతో కలిసి కోహెడలో నూతనంగా నిర్మించే పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని వ్యవసాయం, మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్ పరిశీలించారు. నూతనంగా చేపట్టబోయే మార్కెట్ నిర్మాణ డీపీఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫేజ్-1 కింద చేపట్టే నిర్మాణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పాలక వర్గ సభ్యులు అయనకు ముందుగా ఘన స్వాగతం పలికారు.

అనంతరం పాలకవర్గం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు పి.ఉదయ్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కొహెడ గ్రామ రెవిన్యూ పరిధిలో నూతనంగా నిర్మించే మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్‌ను నిర్మించబోతున్నట్లు తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా అనేక సదుపాయాలతో కూడిన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మార్కెట్ హబ్‌గా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా సమీకృత మార్కెట్ కూడా నిర్మిస్తామని అన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వారా రైతులు మంచి ఎగుమతులు, దిగుమతులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు త్వరలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. విశాలమైన ప్రాంతంలో మార్కెట్ నిర్మించడం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. ఇక్కడికి వచ్చే వాహనాల పార్కింగ్ సమస్యలు కూడా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్ సీ హెచ్. బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, అధికారులు, రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు ఆర్. లక్ష్మణుడు, ప్రాంతీయ సంచాలకులు ఈ.మల్లేశం, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఎస్.ఇ. లక్ష్మణ్ గౌడ్, డీఇ. రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్, శ్రీనివాస్, మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహా రెడ్డి, హర్ష, విజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.



రోడ్ల నిర్మాణాలకు

నిధులు మంజూరు చేయండి

కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్

నవతెలంగాణ-నాగోల్

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌ను శుక్రవారం కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత డివిజన్‌లోని హనుమాన్ నగర్ కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ హనుమాన్ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణాలకు, అదేవిధంగా పలు కాలనీలలో రోడ్ల అభివృద్ధి, వీధి దీపాలు మరమ్మతులు, డ్రైనేజీ ఇతర సమస్యలకు తగిన నిధులను మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినతి పత్రం అందుకున్న కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. నాగోల్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు తగిన నిధులను మంజూరు చేయించి.. వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని చెప్పారని చెప్పారు.

సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్

మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ - హస్తినాపురం

సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శులు ఆలేటి ఎల్లయ్య కోరారు. భూపేష్ గుప్తా నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, పేదలు, సంక్షేమం కోసం పాటుపడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఎల్బీనగర్ సర్కిల్ 2వ మహాసభ 2024 నవంబర్ 24న భూపేష్ గుప్తా నగర్‌లో మహాసభల ప్రారంభ రోజున భూపేష్‌నగర్ నుండి నందనవనం ర్యాలీ నిర్వహించిన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అనంతరం జరిగే ప్రతినిధుల సభకు 70 మందితో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని, ఈ మహాసభలలో ప్రభుత్వాల పని విధానాల పట్ల సమీక్షలు జరిపి, పార్టీ భవిష్యత్ కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నారని, ఎల్బీనగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన భవిష్యత్‌లో ప్రజాపోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం రోజున జరిగే ఎల్బీనగర్ సర్కిల్ మహాసభను జయప్రదం చేయుటకు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి సహాయ సహకారాలు అందించి.. పార్టీ మహాసభలతో పాటు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు సహకరించాలని సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందనవనం శాఖ కార్యదర్శి మంతని యాదయ్య, చంపాపేట శాఖ కార్యదర్శి బి.దుర్గారావు, సభ్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సత్యం హియరింగ్ క్లినిక్ సీజ్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి

నవతెలంగాణ-నాగోల్ / సిటీబ్యూరో

నాగోల్‌లో ఉన్న సత్యం హియరింగ్ క్లినిక్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ గీత ప్రసాద్, సిబ్బంది పి.శ్రీనివాస్, సిబ్బందితో కలిసి క్లినిక్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హియరింగ్ క్లినిక్ నిర్వాహకులు హన్మీరెడ్డి అర్హత లేకుండా క్లినిక్‌ను నడుపుతున్నట్టు గుర్తించారు. అదనంగా వైద్య పరికరాలు, యాంటి బయోటిక్ మందులు తనిఖీ సమయంలో దొరికాయి. దీంతో అర్హత లేకుండా, చట్టవిరుద్ధంగా క్లినిక్‌ను నడుపుతున్నట్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు. హన్మీరెడ్డి వైద్య నిపుణుడిగా మెడిసిన్ అభ్యసిస్తున్నాడు. ఇది అల్లోపతి చట్టం 2010 ఉల్లంఘన కిందకి వస్తుందని డీఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు. అర్హత గల వైద్యులు, సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ క్లినిక్ నడపడం సరికాదనీ, ఇది ప్రజలకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని గమనించామని తెలిపారు. తమ బృందం సమక్షంలో ప్రజారోగ్యం, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సత్యం హియరింగ్ క్లినిక్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు. జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన ఏ హాస్పిటల్ పైన అయినా కఠిన చర్యలు ఉంటాయని డీఎంఅండ్‌హెచ్ డాక్టర్ టి.రఘునాథస్వామి హెచ్చరించారు.

సర్వే వివరాల ఆన్‌లైన్ బాధ్యత

ఉపాధ్యాయులకు కేటాయించొద్దు

- టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి) రాష్ట్ర అధ్యక్షులు



అచ్చుమల్ల వెంకన్న (యస్.వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్వే విరాల ఆన్‌లైన్ బాధ్యతను ఉపాధ్యాయులకు కేటాయించొద్దని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు, లచ్చుమల్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక పూట బడిలో విద్యను బోధిస్తూ రెండో పూట ఇంటింటికీ తిరిగి సమగ్ర కుటుంబ ఆర్థిక సామాజిక విద్యా సర్వేలో పాల్గొంటూ వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 28వ తేదీ వరకు వివరాల నమోదు కార్యక్రమం అయిపోతుందనీ, ఈ వివరాల ఆన్‌లైన్ నమోదు బాధ్యతలను ఇతరులకు అప్పగించి ఉపాధ్యాయులను పాఠశాలకే పరిమితం చేసి విద్యా సంవత్సరాన్ని కాపాడాలని కోరారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- కొలన్ శంకర్ రెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కాంగ్రెస్ మోసాలను ఎండ కట్టేందుకే బీజేపీ యుద్ధం మొదలు పెడుతున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు. బడంగ్‌పేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు ఎత్తి చూపించేందుకు బీజేపీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకుపెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒకటి నెరవేర్చలేదని ఆరోపించారు. ఓట్ల కోసం మోసపూరితమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. వాళ్ల మోసాలను ఎత్తిచూపేందుకే బీజేపీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం, ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదటగా బైకు ర్యాలీ, బహిరంగ సభలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి.. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎత్తిచూపుతామని హెచ్చరించారు. 75 ప్రశ్నలతో ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమగ్ర సర్వే గొప్పగా చేస్తున్నామని మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లోకి వెళ్లారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు చవ్వ శ్రావణ్ కుమార్, గాజుల మధు, రామిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

గంజాయి పట్టివేత.. 8 మంది అరెస్ట్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ముగ్గురు నిందితులను, వారి వద్ద గంజాయి కొనుగోలు చేస్తున్న ఆరుగురు నిందితులను ఎస్సార్ నగర్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఎస్.ఆర్ నగర్ ఏసిపి వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్కంపేట లో నివసిస్తున్న ఆలపాటి హరికృష్ణ, జె నవీన్ ఇద్దరు స్నేహితులు సులువుగా ఎక్కువ డబ్బులు సంపాదించాలని గంజాయి ఆంధ్ర నుండి తీసుకొని వచ్చి హైదరాబాద్‌లో అమ్మాలని పథకం వేసుకున్నారు. వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఎస్సార్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి ,ఏసీపీ వెంకటరమణ ఆదేశాల మేరకు బృందంగా కలిసి, వారికి అందిన పక్క సమాచారం మేరకు బల్కంపేట లోని రేణుక బిల్డింగులో మూడో ఫ్లోర్‌కు వెళ్లి తనిఖీ చేయగా ఇద్దరు నిందితులు, ఆరుగురు గంజాయి సేవిస్తున్న వారు ఇంటిలో ఉన్నారు. వారిని పట్టుకుని వారి వద్ద నుండి మూడు కిలోల ఎండిన గంజాయి ప్యాకెట్లు, రెండున్నర కిలోల గంజాయి సంచిలో ఉండ గా గుర్తించి స్వాధీనం చేసుకు న్నారు .అదేవిధంగా వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, రెండు తూకం వేసే మిషన్లు స్వాధీనం చేసుకొని నిందితులను ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్‌లోలో నివసిస్తూ కూకట్పల్లి ,బోరబండ, నేరేడ్మెట్ ,సోమాజిగూడ లో నివసిస్తూ ప్రయివేటు ఉద్యోగాలు చేస్తూ గంజాయి అమ్మటం ప్రారంభించి నట్లు నేరస్తులు పోలీసులకు తెలిపారు. నిందితులు హరపాటి హరికృష్ణ , నవీన్, అశోక్ ,చుక్క ఆనంద్ బాబు, శ్యాంసుందర్ రెడ్డి ,రాజ్ కుమార్, పవన్ కుమార్ ,షేక్ ఫర్హాత్ ,ఎం అరవింద్ కృష్ణలను పోలీసులు అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ వెటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 14న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం లో నిర్వహించనున్న రెండో తెలంగాణ వెటరన్స్ ర్యాంకింగ్ ఓపెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దయాకర్ కుసుమ, సెక్రెటరీ నవీన్ కుమార్ మురళి హరి నందన్ బాబు పాల్గొననున్నారు.

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం నవంబర్ 23, 2024 www.navatelangana.com

బండి నెంబరు ఇలా..నేరం జరిగితే పట్టేదెలా

నవతెలంగాణ-బోడుప్పల్



నూతన మోటార్ వాహన చట్టం ప్రకారం వాహనదారులు తమ వాహనం నెంబరు ప్లేట్ పూర్తి స్థాయిలో కనపడేలా చూడాలనే నిబంధన ఉంది. ఇలా ఉండడం వల్ల ఎదైన సంఘటన జరిగినప్పుడు సదరు వాహనం నెంబరు ఆధారంగా జరిగిన సంఘటనపై దర్యాప్తు జరిపేందుకు దోహదపడుతుంది. ఇది గతం పోలీసు శాఖ కూడా అనేక సార్లు చెప్తూ వస్తుంది. ముఖ్యంగా చైన్ స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాల నెంబరు ప్లేట్ ఆధారంగా సంబంధిత వ్యక్తులను పట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. మేడిపల్లి పోలీస్ స్టేషను పరిధిలో పలు వాహనాల యజమానులు నిబంధనలు పాటించకుండా ఇలా నెంబరు ప్లేట్ కనపడకుండా ఉండేలా కొన్ని నెంబర్లు బ్లాక్ చేస్తూ రోడ్డుపై వాహనాలు నడుపుతున్నారు. ఇలాంటి వాహనాలపై దృష్టి సారించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి.

మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయండి

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్





సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1వ తేదీన జరిగే మాలల సింహ గర్జన బహిరంగ సభ జయప్రదం చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. మల్కాజిగిరి ఓల్డ్ నేరేడ్ మెట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ శుక్రవారం మాల మహానాడు నాయకులు రావుల అంజయ్య అధ్యక్షతన జరిగిన మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు రాష్ట్ర నాయకులు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లు పాల్గొని డిసెంబర్ 1వ తేదీన జరిగే సింహ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ మాలలపై జరుగుతున్న వివక్షత మాలలకు దక్కవలసిన రిజర్వేషన్లు మన కాకుండా చేస్తూ ఏ.బి.సి.డి వర్గీకరణ చేయాలని కొంత మంది స్వార్థ పరమైన నాయకులు పనిగట్టుకొని చేయడం సిగ్గుచేటు అన్నారు. మాలల ఆత్మ అభిమానం దెబ్బతీయాలని చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ కు హెచ్చరించారు. మా సత్తా ఏంటో డిసెంబర్ 1వ తేదీన పెరేడ్ గ్రౌండ్ మైదానంలో జరిగే సభని వీరందరికీ సమాధానం చెబుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మాల మహానాడు జంట నగరాల నాయకుడు రాజు వస్తాద్, చెన్నయ్య, వినోద్ కుమార్, జంగం శ్రీనివాస్, గంగాధరి కృష్ణ, ఏ లక్ష్మీపతి, ఉపేందర్, సతీష్, జంగిలి శివకుమార్, ఎస్ లక్ష్మణరావు, జీఎం రమేష్, ఏఎస్ హరి చరణ్, సానాది శంకర్, బి మనోజ్, ఎలిమెల ప్రశాంత్, ఎమ్మార్ సుధాకర్, కృష్ణమూర్తి, గడ్డం వినోద్, కె నరేష్, మాల సంఘ నాయకులు, పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ హౌ మెనీ టీ అండ్ పీస్ 2024 అవార్డును అందుకున్న మోమిన్ భాష

నవతెలంగాణ-నేరేడ్ మెట్



హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ స్టేట్ అధ్యక్షులు మోమిన్ భాష ఇంటర్నేషనల్ హౌ మెనీ టీ అండ్ పీస్ అవార్డు 2024 అవార్డును తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఐడి కార్డును నేషనల్ ఫౌండర్, అధ్యక్షులు అయ్యప్ప చేతులమీదుగా అందజేశారు. అనంతరం నూతనముగా అపాయింట్ అయిన వారికి అపాయింట్మెంట్ లెటర్స్ ను అందజేసి, వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మోమిన్ భాష మాట్లాడుతూ తను నమ్మి పదవి ఇచ్చిన, హ్యూమన్ రైట్స్ ఆల్ ఇండియా నేషనల్ ఫౌండర్, చైర్మన్ అయ్యప్ప కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైర్మన్ నారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు ఆశ, జాన్సి, భాగ్యరాణి, భాగ్యలక్ష్మి, పద్మ, శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి, లక్ష్మణ్, రఘు, చైనా రాణి, చైతన్య, సంగీత, మల్లిక, అంజయ్య, విమల, దేవి, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యలు పరిష్కరించాలి

జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి కార్పొరేటర్ సునీత వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధి లోని పలు బస్తీలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఖైరతాబాద్ లోని జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని తన కార్యాలయం లో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల లో మంచినీటి సరఫరా వారానికి ఒకసారి రావడం జరుగు తుందని, దీనివల్ల మంచి నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జలమండలి ఎండి అశోక్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన అధికారి వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మేకల రాము యాదవ్, మహిళలు, అధిక సంఖ్యలో బస్తీ వాసులు, పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో చోరీ

నవతెలంగాణ - పోచారం



మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలో ఐటీ కారిడార్ పీఎస్ పరిధి ఘనపూర్ ఫకీర తెక్య ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గర్భగుడిలో ఉన్న విగ్రహంతో పాటు ఐదు గ్రాముల బంగారం పుస్తె, ఐదు తులాల వెండి కళ్ళు దొంగలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు సీసీటీవీ కెమెరాల సహాయంతో కీసర ఆర్ జీకే కాలనీకి చెందిన పెండెం రాజు (39) కొండోజు నరసింహ చారి (51)లను దొంగలుగా గుర్తించారు.

నాలాపై బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలవాలి

నవతెలంగాణ - చర్లపల్లి



రద్దయిన రూ.64 లక్షల బడ్జెట్ మళ్లీ టెండర్ పెట్టించాలని ఎల్బీనగర్ ఇంజనీరింగ్ ఎస్ఈ నిత్యానందంకు కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారం పెద్దనాల పై మొత్తం ఏడు బ్రిడ్జిలు ఉండగా అందులో ఐదు బ్రిడ్జిలు తన ఆధ్వర్యంలో నిర్మించారని తెలిపారు. మిగిలిన రెండు బ్రిడ్జిలు ఒకటి అంబేద్కర్ విగ్రహం నుండి భవాని నగర్ కు వెళ్లే దారిలో ఉన్న బ్రిడ్జి దీనికోసం రూ.94 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. తొందరలోనే పనులు ప్రారంభించనున్నామని చెప్పారు. అంబేద్కర్ నగర్, కార్తికేయ నగర్ మధ్యలో పోచమ్మ టెంపుల్ వద్ద నున్న బ్రిడ్జి నిర్మాణానికి దాదాపు రూ.64 లక్షల నిధులు మంజూరు చేయించి, నాలుగు సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో మంజూరైన చాలా పనులను క్యాన్సల్ చేశారని చెప్పారు. అందులో భాగంగా నాచారంలో ఈ బ్రిడ్జి కూడా టెండర్ క్యాన్సిల్ చేశారని తెలిపారు. ఈ బ్రిడ్జి కింద పెద్ద రాతిబండ ఉండడం, నాలా పక్కనే ఆనుకొని చిన్నచిన్న రెండు ఇల్లులు ఉండడంతో పనులు చేయలేకపోయామన్నారు. కాబట్టి ఇంజనీరింగ్ ఎస్ఈ నిత్యానందంను కలిసి క్యాన్సిల్ అయిన రూ.64 లక్షల బడ్జెట్ మళ్లీ టెండర్ పెట్టించాలని కోరామని చెప్పారు. తొందర్లోనే తిరిగి నిధులు మంజూరు చేయించి టెండర్ చేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో సాయి జన్ శేఖర్ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరిస్తా : కార్పొరేటర్ శ్రీదేవి

నవతెలంగాణ - చర్లపల్లి



దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తూ , కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ అన్నారు.శుక్రవారం బి.యన్.రెడ్డి నగర్ లో యుజిడి, వాటర్ వర్క్స్ ఏఈ సందీప్ తో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు. 15 రోజుల నుంచి నీటి సమస్యను ఎదుర్కొంటున్న కాలనీవాసుల ఫిర్యాదు మేరకు శుక్రవారం బి.యన్.రెడ్డి కాలనీలో అధికారులతో కలిసి వాటర్ లైన్ లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏఈ సందీప్ మాట్లాడుతూ.. గత వారం నుంచి సైనిక్ పూరి రాధిక నుంచి వచ్చే నీరు చాలా తక్కువ మోతాదులో రావడంతో వాల్ రిపేర్ కారణంగా నీళ్ళు రావట్లేదని, ప్రతి ఒక్క లైన్ కూడా రిపేర్ చేస్తున్నామని, అందువలనే నీటి సమస్య ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని, వృధా చేయకూడదని, చిన్నచిన్న పైప్ లైన్ సమస్యలను వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్ తో దగ్గరుండి ఏఈ, కార్పొరేటర్ లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కె.రాజు, సబిత, సదానందం, బలవంత్ రెడ్డి, నాగబాలేశ్వరరావు, గణేష్, గోవర్ధన్ రావు, మల్లేష్, ఆదాం పాల్గొన్నారు.

సామాన్యులకు అర్థమయ్యే అన్ని భాషా పుస్తకాలను అందుబాటులో ఉంచాలి

నవతెలంగాణ-కాప్రా



సామాన్య జనానికి అర్థమయ్యే అన్ని భాష పుస్తకాలను అందుబాటులో ఉంచాలని రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ రియాజ్ సూచించారు. శుక్రవారం కాప్రా లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో కేవల్ మహేంద్ర సామాజిక అధ్యయన కేంద్రాన్ని సామాజిక రాజకీయ విశ్లేషకులు మల్లేపల్లి లక్ష్మయ్యతో కలిసి ప్రారంభించారు. స్టడీ సర్కిల్ కార్యదర్శి జి. దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీ పరీక్షల కోసం పుస్తకాల అధ్యానంతో పాటు తప్పని సరిగా వార్త పత్రికలను ప్రతి రోజు చదవాలన్నారు. స్టడీ సర్కిల్‌లో పరీక్షలకు అవసరం అయ్యే పుస్తకాలను పూర్తి స్థాయిలో అందిస్తానన్నారు. చిన్న పిల్లలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తానన్నారు. అందుబాటులో లేని పుస్తకాలను డిజిటల్ చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ... స్టడీ సర్కిల్‌లో ఇంటర్నెట్‌తో కూడిన కంప్యూటర్లను ఏర్పాటు చేయాలన్నారు. తరచూ మేధావులతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుంటారని తెలిపారు. ప్రముఖ శాస్త్రవేత్త సోమమర్ల మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంతో పరిశోధనాత్మక అధ్యాసం సరైన ఫలితాలను ఇస్తుందన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో ట్రేడ్ యూనియన్‌లను ఏర్పాటు చేయడం, ఈసీఐఎల్, హెచ్‌సీఎల్ లాంటి పలు సంస్థల ప్రతినిధిగా ఉంటూనే సింగరేణి కోల్ బెల్ట్ కార్మిక ఉద్యమలకు నాయకత్వం వహించి ప్రజలను చైతన్యం చేశారని కేవల్ మహేంద్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ, ఆల్ ఇండియా ప్రోగ్రెస్సివ్ ఫోరమ్ కన్వీనర్ స్టాలియన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, జిల్లా అధ్యక్షులు సత్య ప్రసాద్ ఉన్నారు.

సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-కాప్రా



కాప్రా సర్కిల్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కమలానగర్‌లోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి కమిటీని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించింది. ఆలయ అభివృద్ధినే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీని నియమించారు. ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు పెద్ది నాగరాజ్, భీం రెడ్డి భూపాల్ రెడ్డి, ముదిగొండ లింగం, బి. నర్సిములు, సుంకు శ్రీకాంత్ రెడ్డి, నీలకంటి ప్రవీణ్ కుమార్, గద్దె భవాని, ఎం సి విష్ణు, గందుల్లా శివ కుమార్, ఉదయ్ కుమార్ రెడ్డి, పోతరాజు అరుణ్ కుమార్, కల్లపు ప్రకాష్, దువ్వ వెంకట్ రావు, పద్మావతి, శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈఓ శ్రీనివాస్ రావు ,డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి ,పావని రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి విట్టల్ నాయక్ ,పాకాల రాజు ,అజీజ్ ,పూర్ణ యాదవ్ ,అనిల్ పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు తెలిపిన పన్నాల

నవతెలంగాణ - చర్లపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, సర్వేలో భాగంగా మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని వారి నివాసంలో కలిసి వారి కుటుంబ వివరాలు నమోదు చేసుకున్నారు. ఎన్యుమరేటర్ ఎంటమాలజీ మేనేజర్ రమేష్, ఎన్యుమరేటర్ వాణి కార్పొరేటర్ నివాసానికి వెళ్లి ఈ సర్వే నిర్వహించారు. ఎన్యుమరేటర్ అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇవ్వడంతో వివరాలు నమోదు చేసుకున్నారు. వెంకటేష్, సూపర్వైజర్ ముఖేష్, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

- నార్త్ జోన్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్



నవతెలంగాణ-బేగంపేట

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. శుక్రవారం మహంకాళి డివిజన్ పరిధిలోని బంగారు, వస్త్ర వ్యాపారులతో ఆమె పీజీరోడ్లోని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం హాలులో సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిరోధించడానికి, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వ్యాపారులు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. కేవలం పోలీసులే కాకుండా ప్రజలు కూడా తాము సమాజంలో భాగమేననే ఆలోచనతో పోలీసులకు సహకరించాలని సూచించారు. బంగారు, వస్త్ర వ్యాపారులు ఇతర పట్టణాలు, రాష్ట్రాల నుంచి వస్తుంటారని వారి పూర్తి వివరాలు సేకరించి పెట్టుకోవాలని ఆమె సూచించారు. సైబర్ మోసాలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం, ఫైర్ సేఫ్టీ, ఎలక్ట్రికల్ సేఫ్టీ, అత్యవసర సమయాల్లో ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వస్త్ర దుకాణాలకు చెందిన వ్యాపారులు తమకు ఎదురవుతున్న సమస్యలను డీసీపీ దృష్టికి తీసుకుని రాగా వాటిని పరిష్కరిస్తానని ఆమె హామి ఇచ్చారు. అదనపు డీసీపీ అశోక్, ఏసీపీ సర్దార్ సింగ్, ఇన్స్పెక్టర్లు నర్సింగ్గావు, రాఘవేందర్, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న మలాల సింహ గర్జన విజయవంతం చేయండి..

- ఎమ్మెల్యే గడ్డం వివేక్

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట శుక్రవారం రాత్రి తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. డిసెంబర్ 1న జరగబోవు మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాల సంఘాల జేఏసీ కన్వీనర్ సర్వయ్య , భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మందాల భాస్కర్ శంకర్ లు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని మాలలు మాల అనుబంధ కులాలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి కోసం, మాలల ఐక్యత కొరకు డిసెంబర్



ఒకటవ తేదీన జరగబోవు మాలల సింహగర్జనతో మాలల ఐక్యత చూపెట్టాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. జీహెచ్ఎంసి పరిధి పట్టణంతో పాటు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి నిజమైన అంబేద్కర్ వారసులైన మాలలు ప్రతి ఇంటి నుండి స్వచ్ఛందంగా యువతి, యువకులు, కార్మికు లు, కర్షకులు, విద్యార్థిని, విద్యార్థులు ప్రొఫెసర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా వచ్చి ఈ సభను విజయవంతం చేయాల న్నారు.గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ. డిసెంబర్ ఒకటిన జరగబోయే సభ ఏ ఒక్కరికి వ్యతిరేకంగా పెట్టేది కాదని మాల, మాల ఉపకులాల ఐక్యత అభివృద్ధి కొరకు మాత్రమే అందరం కలిసికట్టుగా ఒక దగ్గరికి వచ్చి తెలంగాణ అభివృ ద్ధిలో దాంతోపాటు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ఈ సభ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ కన్వీనర్ సర్వయ్య ,ఓయూ ప్రొఫెసర్ సౌద నవీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు గడదాసు వెంకటేశ్వర్లు, ఉదయ్, రిటైర్డ్ ఎంప్లాయ్ శంకర్ , ప్రేమ్ కుమార్ , లెఫ్టినెంట్ నరేష్ కుమార్ , అంసా ఓయూ అధ్యక్షులు నామ సైదులు, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు నూకమల్ల వీరస్వామి, మాదాసు రాహుల్ , చిక్కుడు వెంకట్, పసరగొండ కిషోర్, సామ శ్రీను, రేణు, పండుగ భాను తేజ పాల్గొన్నారు.

సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి పరామర్శ



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గత వారం రోజులుగా అనారోగ్య రీత్య సికింద్రబాద్ లోని యశోద హాస్పిటల్ నందు అడ్మిన్అయి వైద్యం చేయించుకుంటున్న విషయాన్ని తెలుసుకొని పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు యశోద ఆసుపత్రికి చేరుకొని పరామర్శించడం జరిగింది మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చెందిన వివిధ మండల అధ్యక్షులు మరియు స్థానిక నాయకులు అందరూ పర్వశించి త్వరగా కోలుకోవాలని మనోధైర్యం తెలిపి ప్రజాక్షేత్రం లోకి రావాలని ఆకాంక్షించడం జరిగినది ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై మీరు అందరు ప్రత్యక్షంగా పరోక్షంగా చూపించిన ప్రేమ అభిమానులను ధన్యవాదాలు అంటూ త్వరలోనే ప్రజాక్షేత్రం లోకి వస్తారని తప్పకుండా నా వంతు సహాయ సహకారాలు అన్నివేళల ప్రజలకు పార్టీకి అందించడానికి సిద్ధంగా ఉన్నానని మీడియాకు తెలియజేశారు.

కురుక్షేత్ర అనుస్మరణాయ పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-కల్చరల్

భారతీయత గొప్పతనాన్ని సమగ్రత సమైక్యతను విదేశాలు ఘనంగా చూస్తున్నాయని, ప్రతిఒక్కరు మన సంస్కృతీ సంప్రదాయాలు ఆచారాలను కాపాడుకోవలసిన అవసరం ఉందని వాసవి మహిళా సమాఖ్య ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి కోరారు . తన కలలో వచ్చిన కథను కురుక్షేత్ర యుద్ధంతో మిళితం చేసి పుస్తకం రూపంలో తీసుకురావడం అభినందనీయం అని ప్రశంసించారు. శుక్రవారం రవీంద్రభారతిలో రచయిత అరుణ్ కొత్త రచించిన తొలి పుస్తకం కురుక్షేత్ర అనుస్మరణాయ ఆవిష్కరణ సభ జరిగింది . ముఖ్య అతిథిగా ఉప్పల రాజ్యలక్ష్మి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు 250 బీసీ నాటి కాలంలో జరిగిన కథకు గణిత శాస్త్రానికి, కురుక్షేత్ర యుద్ధానికి అనుసంధానం చేస్తూ "కురుక్షేత్ర అనుస్మరణాయ రక్షకుని ఆగమనం' ప్రతి ఒక్కరూ చదవాల్సిన ఆసక్తికర పుస్తకం అని పేర్కొన్నారు. సభాధ్యక్షత వహించిన బీఆర్ఎస్ నేత బొగ్గారాపు వరుణ్ మాట్లాడుతూ రచయిత కొత్త అరుణ్ జీవితం గొప్ప స్ఫూర్తిదాయకం అని ప్రశంసించారు. పుస్తకం రాసేంత వరకు గడ్డం తీయనని మూడేండ్ల పాటు ఒక దీక్షలా కృషి చేసి విజయం సాధించారని అభినందించారు. కొత్త కిరణ్ గుప్తా మాట్లాడుతూ విదేశీయులు సైతం హిందూత్వం వైపు మరలుతుంటే ఇక్కడ ఉరుకుల పరుగుల జీవనంలో జనం కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రణాళికతో కాకుండా కలను కథగా మలచిన తమ్ముడు అరుణ్ గర్వకారణం అని అభినందించారు. రచయిత కొత్త అరుణ్ మాట్లాడుతూ చరిత్రను మార్చకుండా కలలో వచ్చిన ఊహను కథగా మలిచానని, 250 బీసీ కాలంలో సింహళ దేశం ప్రస్తుతం శ్రీలంకలో జరిగిన కథ అని వివరించారు. కురుక్షేత్ర అనుస్మరణాయలో తొలి భాగం రక్షకుని ఆగమనం అని, రెండవ భాగం అవతార రహస్యం త్వరలో తీసుకొస్తానని ప్రకటించారు. ఈ గ్రంథాన్ని తన తలిదండ్రులు కొత్త లత ప్రసాద్ లకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో పోలా శ్రీనివాసరావు, కె. కిరణ్ కుమార్, నితిన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకులను రెండు టీమ్ లుగా విభజించి మహా భారతం పై క్విజ్ నిర్వహించారు. కొత్త ప్రియ అరుణ్ సమన్వయం చేశారు.



అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన

నవతెలంగాణ - పోచారం

ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం అనురాగ్ విశ్వవిద్యాలయం,ఆఫీస్ ఆఫ్ ఇండస్ట్రీ అలియాన్స్ ఆధ్వర్యంలో ఈసీఈ మరియు ట్రిప్లి విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమమునకు మైక్రోసిస్ లాజిక్ కంపెనీ సీఈఓ డా.విజయ వీర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం నందు డా.విజయ వీర మొదటి సంవత్సరం ఈసీఈ మరియు ట్రిప్లి విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్తు నందు గల ఎలక్ట్రానిక్ ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు, కృత్రిమ మేధస్సుతో పనిచేసే ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం నందు ప్రొఫెసర్ సిద్ధార్థ గోష్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీ అలియన్స్, ఈసీఈ హెచ్.ఓ.డి ప్రొఫెసర్ మంగళ గౌరీ , ట్రిప్లి హెచ్.ఓ.డి ప్రొఫెసర్ అనిల్ కుమార్, డాక్టర్. ఎం. సంతోష్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీ అలియన్స్, డా.అభిరామ్ ,ఎస్.కె నాయబ్ రసూల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సహృదయ సేవా కార్యక్రమం

నవతెలంగాణ-కల్చరల్

విద్యార్థులలో మానవీయ విలువలు వృద్ధుల పట్ల గౌరవం ప్రదర్శించాలని లిటిల్ స్కాలర్స్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బోధనల మేరకు ఆ విద్యాలయం విద్యార్థులు తరచూ సేవా కార్యక్రమాల్లో చదువుతో పాటు పాల్గొంటూ ఉంటారు. అందులో భాగంగా శుక్రవారం మారుతీ నగర్ లోని ట్రినిటీ వృద్ధాశ్రమం లో వారు దాచుకున్న డబ్బులను వెచ్చించి వృదులకు పండ్లు తిను బండారాలు పంచారు. పంచినవి చిన్న వైనా పిల్లల్లో ఉన్న పెద్ద మనసుకి ఆశ్రమ వాసులు హర్షంవ్యక్తంచేశారు



శ్రోతలను పరవశులను చేసిన హరికథా గానం

నవతెలంగాణ-కల్చరల్

కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ సంస్థల నిర్వహణ లో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై జరుగుతున్న సంప్రదాయ కళల ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో శ్రీ రామ భట్టార్ భాగవతార్ చెప్పిన అన్నమయ్య హరి కథ ఆసాంతం ఆసక్తి కరం గా సాగింది. ఆయన కీర్తనలు అలాపనలో నాట్యం చేయటం లో కథనం చెప్పటంలోనూ తాను తన్మయుడై ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. కాగా పద్మా లయ ఆచార్య భాగవతారిణి పార్వతీ కళ్యాణం హరికథ ను పాటల గానం తో సందర్భోచిత వ్యాఖ్యానం తో తాను మమేకమై శ్రీతలను పరవశం చేశారు. అనంతరంసభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన మండలి చైర్మెన్ గుత్త సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ కళలు మరుగు పడకుండా వుండాలంటే యువతను భాగస్వామ్యులు చేయాలని సూచించారు. అధ్యక్షత వహించిన కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి మాట్లాడుతూ ప్రాచీన కళలు వొక జాతి సంస్కృతి సంప్రదాయాలకు గుర్తింపు అన్నారు ఆకాశ వాణి కేంద్రం విశ్రాం త అధికారి నాగసూరి వేణు గోపాల్ మాట్లాడుతూ పసుమర్తి సత్యనారాయణ శర్మ కు కార్యక్రమం అంకితం చేయటం సముచిత నిర్ణయం అయన సంప్రదాయ కళలు అభిమాని అనీ అయన చేసిన పలు సాంస్కృతిక సాంఘీక కార్యక్రమలు గ్రంథ రూపం లో వెలుగు లోకి రావాలని కోరారు వేదిక పై రమా ప్రభాకర్ తదితరులు పాల్గొనగా కిన్నెర రఘురాం స్వాగతం పలికారు

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణా తెలుగుదేశం పార్టీ పటిష్ట పర్చడంలో భాగంగా జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం జరిగింది. సమావేశానికి సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా అధ్యక్షత వహించారు. సమావేశానికి పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో



భాగంగా పార్లమెంటులోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఒక్కో నియోజక వర్గంలో సభ్యత్వ నమోదు తీరు తెన్నులు, సాధక భాదకాలు పొలిట్ బ్యూరో సభ్యులు అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు 5 లక్షలకుపైగా చేసి పార్టీని బలోపేతం చేయాలని పొలిట్ బ్యూరో సభ్యు లు అరవింద్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సాంకేతికంగా కొన్ని ఇబ్బందులు వస్తున్నా అవి త్వరలో సమసి పోతాయని అన్నారు. పార్టీ పటిష్టత కోసం కొన్ని కఠిన చర్యలు తప్పవని, క్రియాశీలకంగా వ్యవహరించని వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని అన్నారు. కార్యకర్తలు నాయకులు, పార్టీ క్షేత్రస్థాయి బూతులవారిగా సభ్యత్వం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కాట్రగడ్డ ప్రసూన, ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజు గౌడ్తోపాటు తదితరులు పాల్గొన్నారు.